

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

తులం పసిడి రూ.1.79 లక్షలు



సంపుటి : 14 | సంచిక : 32 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 31-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణానికి మంత్రి టీజీ భరత్ రూ.కోటి విరాళం

- విమానాశ్రయం సమీపంలో అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ పనులకు భూమిపూజ
- కర్నూలు జిల్లాకు రూ. 50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం: మంత్రి టి.జి. భరత్
- గత పాలనలో ఆగిన ప్రాజెక్టులకు మోక్షం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు జిల్లాలో మైనార్టీల విద్యాభివృద్ధికి సరికొత్త బాటలు పడనున్నాయి. కర్నూలు విమానాశ్రయం సమీపంలోని ఓర్వకల్లు వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ భవన నిర్మాణ పనులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి శుక్రవారం ఘనంగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమిపూజలో మిగతా 4లో.........



## కుట్రలు చేస్తున్నారు.. అప్రమత్తంగా ఉండండి –మంత్రి నారా లోకేశ్

కాకినాడ, జనవరి 30

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. శుక్రవారం కాకినాడ టీడీపీ కార్యకర్తలతో మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. వైసీపీ కల్తీ పార్టీ అని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం, కల్తీ నెయ్యి.. ఆఖరికి పార్టీ మొత్తం పైనుంచి కింద వరకు కల్తీనేనని సెటైర్లు గుప్పించారు.



## యోగి నిజమైన హిందువైతే-అవిముక్తేశ్వరానంద్ స్వామి సవాల్

పల్లె వెలుగు

'మాఘ మేళా'లో పవిత్రస్నానం కోసం రథంలో ఇటీవల వచ్చిన జ్యోతిష్ పీఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతిని ఉత్తరప్రదేశ్ అధికారులు అడ్డుకున్నప్పటి నుంచి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హిందుత్వంపై ఆయన విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. తాజాగా ఆయన యోగి ఆదిత్యనాథ్‌పై బహిరంగ యుద్ధం ప్రకటించారు. యోగి తాను హిందువునని నిరూపించుకోవాలని సవాలు చేశారు. యోగి నిజమైతే హిందువైతే ఉత్తరప్రదేశ్‌లో 40 రోజుల్లోగా గోవుమాంసం ఎగుమతిని నిషేధించి, రాజ్యమాతగా గోవును ప్రకటించాలని సవాలు చేశారు. ఆ విధంగా చేయలేకపోతే ఆయనను నకిలీ హిందువుగా అనుకోవాల్సి వస్తుందన్నారు. 'కాషాయం కట్టుకోవడం, ప్రసంగాలు ఇచ్చినంత ముఖ్యమైనది గో సేవ, ధర్మాన్ని రక్షించడం' అని వారణాసిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు. భారతదేశం ఎగుమతి చేస్తున్న బీఫ్‌లో 40 శాతం వాటా ఉత్తరప్రదేశ్‌దేనని, బీఫ్‌ను ఎగుమతి చేయడం ద్వారా రామరాజ్యం కలను నిజం చేయాలనకుంటున్నారా అని యోగి ఆదిత్యనాథ్‌ను ఆయన ప్రశ్నించారు. గోవు మాంసాన్ని గొడ్డుమాసం కేటగిరి కింద ఎగుమతి చేస్తున్నారని ఆయన విమర్శించారు.



## చరిత్ర సృష్టించనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఎవరికీ సాధ్యంకాని రికార్డు

- ఒకే ప్రధానమంత్రి పదవీకాలంలో తొమ్మిది సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఏకైక ఆర్థిక మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించబోతున్నారు.





## సిట్ నోటీసులపై హైకోర్టుకు వెళ్లే యోచనలో కేసీఆర్..!

పల్లె వెలుగు

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక దర్యాప్తు బృందం (ూ×ు) మధ్య జరుగుతున్న నోటీసుల పర్వం ఇప్పుడు హైకోర్టు మెట్లెక్కే అవకాశం కనిపిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసుల దర్యాప్తులో భాగంగా సిట్ వేగవంతమైన చర్యలు చేపట్టింది. **సిట్ నోటీసులు.. హైడ్రామా...** సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చే క్రమంలో బంజారాహిల్స్‌లోని ఆయన నందినగర్ నివాసాన్ని ఎంచుకున్నారు. కేసీఆర్ అందుబాటులో లేకపోవడంతో, సిట్ అధికారులు నిబంధనల ప్రకారం నోటీసులను నందినగర్ నివాసంలోని గోడకు అతికించారు. సాక్ష్యులను లేదా కేసుతో సంబంధం ఉన్న వ్యక్తులను విచారించేందుకు పోలీసులకు ఉండే అధికారాల కింద (ూవష్ఱశీఅ 160 జతీూజ) ఈ నోటీసులు జారీ చేశారు. ఎల్లుండి(ఆదివారం) మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని సిట్ అధికారులు నోటీసులో పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల జల వివాదం -సీడబ్ల్యూసీ సమక్షంలో కొత్త అభ్యంతరాలు

పల్లె వెలుగు

ఏపీ, తెలంగాణ ఇరిగేషన్ అధికారులతో సీడబ్ల్యూసీ చైర్మన్ సమక్షంలో తెలుగు రాష్ట్రాల మొదటి జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసిందని ఏపీ ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. సీడబ్ల్యూసీ తమ నివేదికను పీపీటీ రూపంలో కేంద్ర జల సంఘం అధికారులు ప్రెజెంటేషన్ చేశారని వెల్లడించారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల మొదటి జల వివాదల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను ఏపీ ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు మీడియాకు వెల్లడించారు.



## ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు ద్రోహం: హరీశ్ రావు

పల్లె వెలుగు


తెలంగాణ ప్రభుత్వం సీడబ్ల్యూసీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్లను ఆపితేనే ఢిల్లీ మీటింగ్‌కు వెళ్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారని.. మరి ఇప్పుడెందుకు వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు.. సీడబ్ల్యూసీ సమావేశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇది తెలంగాణకు 'మరణ శాసనం' లాంటిదని, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసే ప్రయత్నమని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఈ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నారని, ప్లాన్ ప్రకారమే నల్లమల్ల సాగర్, బనకచర్లకు సహాయం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి బనకచర్లను ఆపితేనే ఢిల్లీ మీటింగ్‌కు వెళ్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారని.. మరి ఇప్పుడెందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. నీటిపారుదల, జల వనరుల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్.. తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డుపడ్డ వ్యక్తి అని, ఈ సమావేశానికి ఆయన ఎలా నాయకత్వం వహిస్తారని ప్రశ్నించారు. నికార్సైన తెలంగాణ ఇంజనీర్ దొరకలేదా అని ధ్వజమెత్తారు.



## అమరావతి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు

పల్లె వెలుగు

బిట్స్ పిలానీ తన ఏపీ రాజధాని అమరావతి క్యాంపస్ నిర్మాణ కార్యకలాపాలను ప్రారంభించడానికి పూర్తి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం బిట్స్ పిలానీ సంస్థ 70.011 ఎకరాల్లో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ప్రజా రాజధాని అమరావతిలో ఈ క్యాంపస్ నిర్మాణం అభివృద్ధికి కీలకమైన ముందడుగు అని భావిస్తున్నారు..నవ్యాంధ్ర రాజధాని అమరావతి విద్యా హబ్‌గా రూపాంతరం చెందే దిశలో ఓ భారీ ముందడుగు పడింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థ బిట్స్ పిలానీ (దీఱతీశ్రీఞ ×అర్ఱబ్వ శీట ఎవష్ట్రఅశీశ్రీశీస్త్రఎ ఖఅఎ ాఎఱవవఅఎవ) తన నూతన క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు అధికారికంగా ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం.. బిట్స్ పిలానీ సంస్థకు అవసరమైన భూమిని కేటాయించింది. తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెం పరిధిలో మొత్తం 70.011 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో బిట్స్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల మధ్య శుక్రవారం భూ విక్రయ ఒప్పందం పూర్తయింది. మొదటి దశలోనే సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.
అవకాశం ఉంటుంది.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
శనివారం 31-01-2026

## ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 30 :
సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఎస్‌డిపిఐ) ఆధ్వర్యంలో వెలుగోడులోని గాంధీ నగర్ లో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు అహింసా మార్గాన్ని ఆయుధంగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించిన మహానీయుడు మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మహిద్దీన్ మాట్లాడుతూ గాంధీ త్యాగం అహింసా సామాజిక న్యాయం విలువలను ప్రజలు తమ జీవితంలో అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆత్మకూరులో గాంధీ వర్ధంతి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 30:
శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూరులో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం 78వ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీశైలం అసెంబ్లీ కమిటీ సభ్యులు మాసూం భాష మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస త్యాగం సామాజిక న్యాయం విలువలు నేటి సమాజానికి మార్గదర్శకం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు పాల్గొన్నారు.



## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
జనవరి 30న జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ ని, ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు, విలువలు ప్రతి భారతీయుడు తన జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని ఎన్ ఎం డి ఫయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడివేముల మండలానికి ఎమ్మెల్యే గౌరు చరితమ్మ రాక

పల్లె వెలుగు దినపత్రిక



గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలానికి నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన మొట్టమొదటిసారిగా మండలానికి ఆమెరాక ఉదయము గడివేములలో ఎన్టీఆర్ భరోసాపెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరము పెసర వాయి దగ్గర ఉన్న కేసీ కెనాల్ నందు నీటి విడుదలైన సందర్భముగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారుఅని మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి, మరియు గడివేముల మండల ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి తెలిపారు.

# లడ్డూపై విష ప్రచారం: కూటమి ప్రభుత్వానికి 'సద్బుద్ధి' కలగాలని కాటసాని ప్రత్యేక పూజలు!





-సిబిఐ నివేదికతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముసుగులు తొలగిపోయాయి.
-డైవర్షన్ పాలిటిక్స్ కోసమే భక్తుల మనోభావాలతో ఆటలా?
-నోరు కడుక్కోవాల్సింది పవన్ కళ్యాణే.. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి నిప్పులు.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం చేసిన అసత్య ప్రచారాలను ఖండిస్తూ, ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్ఆర్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి నిరసన గళం విప్పారు. శుక్రవారం కల్లూరు అర్బన్ కృష్ణానగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా కూటమి నేతల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం అపవిత్ర రాజకీయం! పూజ అనంతరం కాటసాని మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు కొలిచే శ్రీవారి ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నీచమైన రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ విచారణలో తేలిపోయిందని, దీంతో కూటమి నేతల అసత్యాలు బట్టబయలయ్యాయని పేర్కొన్నారు. కేవలం ఎన్నికల హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ 'డైవర్షన్ పాలిటిక్స్' కు తెరలేపారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ ఆత్మశుద్ధి చేసుకోవాలి! సనాతన ధర్మం పేరుతో మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్, ఇప్పుడు సిబిఐ నివేదిక తర్వాత ఏం సమాధానం చెబుతారని కాటసాని ప్రశ్నించారు. "పవన్ కళ్యాణ్ మీరు కడగాల్సింది మెట్లు కాదు, మీ అపవిత్రమైన నోరు. ఆత్మశుద్ధి చేసుకోవాల్సింది మీరే" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు కూటమి నేతలు వెంటనే స్వామివారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పాణ్యంలో అవినీతి రాజ్యం! నంద్యాల జిల్లాలో, ముఖ్యంగా పాణ్యం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నేతలు గ్రావెల్, మద్యం అమ్మకాల్లో భారీ అవినీతికి పాల్పడుతున్నారని కాటసాని ఆరోపించారు. చివరికి అధికారుల బదిలీల్లో కూడా వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. తనపై కబ్జా ఆరోపణలు చేసిన వారు, అధికారంలో ఉన్నారు కాబట్టి రెండేళ్లలో ఎంక్వయిరీ చేసి నిజాలు నిరూపించాలని సవాల్ విసిరారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి, నందికొట్కూరు సమన్వయకర్త దారా సుధీర్, కోడుమూరు సమన్వయకర్త ఆదిమూలపు సతీష్, కల్లూరు అర్బన్ పరిధిలోని వైఎస్ఆర్సీపి కార్పొరేటర్లు, ముఖ్య నేతలు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ సెంటర్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టీ.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిపిఎం మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, లతో పాటు నాయకులు జైలాన్, రత్నమయ్య,గౌడ్, కృష్ణ,చెన్నయ్య, నాగన్న,వీరితో పాటు 30మంది కార్యకర్తలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ మహాత్మా గాంధీ స్ఫూర్తితో




గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి నేను అందరితో కలసి పోరాడుతాను. గ్రామీణ పేదలమైన మనకు 'పని' హక్కును కల్పించిన చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ఈ చట్టం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది. గ్రామాభివృద్ధికి తోడ్పడింది. పురుషులతో పాటు మహిళలకు సమానవేతనం ఇచ్చింది. వికలాంగులకు పనులు కల్పించింది. పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు ఏర్పాటు చేసింది.



శ్రమకు గౌరవాన్ని ఇచ్చింది. వ్యవసాయాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తోడ్పడింది ఈ చట్టం. పేదలకు పని హక్కును కాలరాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నాను. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తానని గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30వ తేదీన అందరి ఎదుట ప్రతిజ్ఞ చేశారు.

# పోలీసు డైరీని ఆవిష్కరించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపకల్పన చేసిన 'పోలీసు డైరీ – 2026' ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ డైరీలో పోలీసు అధికారులకు మరియు పోలీసు సిబ్బందికి నిత్యం అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని పొందుపరచడం పై కర్నూలు ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. ఈ డైరీ విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ పోలీసు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, అసోషియేషన్ సెక్రటరి స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి చంద్రశేఖర్, కార్యనిర్వాహక సభ్యుడు ఖాజా బందా, కార్యనిర్వాహక సభ్యులు వెంకటేశ్వరరావు, మల్లికార్జున, రాష్ట్ర కో – ఆప్సన్ సభ్యుడు కిశోర్ కుమార్ పాల్గొన్నారు.

# మోదీ నయవంచనకు పుష్కరకాలం






**-ఉపాధి హామీ పథకాన్ని పాతరేసేందుకు కేంద్రం కుట్ర.**

**-నిరుపేదల ఆర్థిక భరోసాపై గొడ్డలి పెట్టు -ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.ఆవుల శేఖర్ ధ్వజం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

"దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టిన ఈ 12 ఏళ్ల కాలం.. భారత నిరుపేదల పాలిట నయవంచనకు 'పుష్కరకాలం'గా మారిందని" ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలోని కోట్లాది మంది గ్రామీణ నిరుపేదలకు రాజ్యాంగబద్ధంగా లభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆయన నిరసించారు. పాత ఉపాధి చట్టాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.బాబా ఫకృద్దీన్ అధ్యక్షతన భారీ 'సామూహిక సత్యాగ్రహ దీక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆవుల శేఖర్ మాట్లాడుతూ.. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని పాతరేసేందుకు మోదీ ప్రభుత్వం 12 ఏళుగా కుట్రలు చేస్తూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2005 ఆగస్టు 23న పార్లమెంటు ఆమోదం పొందిన ఈ చట్టాన్ని, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ అనంతపురం జిల్లా నార్పల మండలం బండపల్లిలో ప్రారంభించారని, అప్పట్లో వామపక్షాలకు ఉన్న 63 మంది ఎంపీల బలంతో పదవులు కోరకుండా పేదల తిండి కోసం సాధించుకున్న చట్టం ఇదని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా పేదలు ఆర్థికంగా నిలదొక్కుకుంటుంటే, అది గిట్టని భూస్వామ్య, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కొత్తగా 'జిరాంజీ' బిల్లును తెచ్చిందని ఆరోపించారు. "దేశాన్ని మోదీ, అమిత్ షా అమ్ముతుంటే, అంబానీ, అదానీలు కొంటున్నారని" ఎద్దేవా చేశారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు భరించేదని, ఇప్పుడు రాష్ట్రాలపై 40 శాతం భారం వేయడం అంటే పేదలను పథకం నుండి తరిమేయడమేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రానికి వత్తాసు పలకడం శోచనీయమని, గతంలో 'నేను ప్రశ్నిస్తాను' అన్న జనసేనాని పవన్ కళ్యాణ్ ఇప్పుడు స్వయంగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉండి కూడా కేంద్రం చేస్తున్న అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. పేదరికం, నిరుద్యోగం, వలసల వంటి సమస్యలను కేవలం పేర్లు మార్చి ప్రచార ఆర్భాటాలతో పరిష్కరించడం సాధ్యం కాదన్నారు. కూలీలకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని, పనిదినాలను 125 రోజులకు పెంచి రూ. 700 వేతనం అందించాలని డిమాండ్ చేశారు. నేటి నుండి 10 రోజుల పాటు రాష్ట్రవ్యాప్త అవగాహన కార్యక్రమాలు చేపడతామని, కేంద్రం దిగి రాకపోతే అన్ని సంఘాలను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి మురళీధర్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ రియాజ్ , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఆర్ సామేలు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు భూముని శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి రాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మయ్య, దస్తగిరి, నాగరాజు, వెంకటసుబ్బయ్య వందలాది మంది మహిళ వ్యవసాయ కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# గుంటూరులో వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం





**-శ్రీ విశ్వకర్మ పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు**

**-ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ**

**-వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా హోమ క్రతువు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని శ్రీ గిరి నాగమాంబ వరలక్ష్మి ధర్మ నిలయంలో శ్రీ విశ్వకర్మ పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. తెల్లవారుజామున 6 గంటల నుండే వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు. మొదటగా గణపతి పూజ, పుణ్యహావాచనం నిర్వహించిన అనంతరం అఖండ దీప స్థాపన చేశారు. రక్షాబంధనం, ఆదిత్యది నవగ్రహ అష్టదిక్పాలక పూజ, కలశ స్థాపన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అనంతరం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధాన యజ్ఞ క్రతువు ముగిసిన తర్వాత నిర్వహించిన పూర్ణాహుతిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రముఖుల సమక్షంలో..ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ హాజరయ్యారు. ఆమెతో పాటు కార్పొరేషన్ డైరెక్టర్లు తాలబత్తుల సాయి, తిరువళ్ళూరు పద్మావతమ్మ, డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, సుతారు రాఘవేంద్ర తదితరులు యజ్ఞంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహక బృందం ఈ యజ్ఞ మహోత్సవం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ క్రిస్టీపాటి మాయబ్రహ్మ ఆచారి, విరాట్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపకులు మేడూరి రమణ మూర్తి మరియు నిర్వాహక కమిటీ సభ్యులు కె. రావణ బ్రహ్మ, గౌరీ శంకర్, అద్దంకి సుబ్బారావు, వంగవోలు హనుమంతరావు, శ్రీపతి మహిబ్రహ్మ ఆచారి, పిచ్చయ్య గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. వేద గురువులు ఆలూరి సుబ్రహ్మణ్యం, ఆలూరి కేశవాచారులు, పెద్దవరపు మణి బ్రహ్మాచార్యుల పర్యవేక్షణలో యజ్ఞ క్రతువు నిర్వహించబడింది. లోక కల్యాణం కోసం నిర్వహించిన ఈ యజ్ఞంలో గుంటూరు పరిసర ప్రాంతాల నుండి విశ్వబ్రాహ్మణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ వర్ధంతి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 30:



బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి భావన రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆయుష్ వైద్యాధికారి నాగరాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజీ కుష్టు వ్యాధి గ్రస్తులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై గ్రామాలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి భావనా రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కస్తూరిబా పాఠశాలతో పాటు బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కూడా ఎంపీడీవో గాయత్రి తో పాటు డిప్యూటీ ఎంపీడీవోలు అన్నం పురుషోత్తం, చంద్రమౌళి,ఏపీవో వసుధ రెడ్డి, ఏవో శ్యామల,సిబ్బంది గాంధీజీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు.

## దోమల నివారణకి చర్యలు

మహానంది, పల్లె వెలుగు



దోమల నివారణకి చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం మహానందిలోని డ్రైనేజీ కాలువల్లో మురుగును పారిశుద్ధ్య కార్మికులు తొలగించి శుభ్రం చేశారు. పారిశుద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరంగా ఉంటామన్నారు.

## ఫోక్స్ చట్టం పై విదార్థులకు అవగాహన





హోళగుంద పల్లె వెలుగు జనవరి-30

ఫోక్స్ చట్టం పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం బాలికల అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు.18 సంవ్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలని సూచించారు. మేనరికం, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. మిషన బాలల హక్కులు, చైల్డ్ హెల్ప్‌లైనలకు సంబంధించిన 1098, 100 టోల్‌ఫ్రీ నెంబర్ల ఆవశ్యకతను తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, విద్య ఆవశ్యకతపై బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**-రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు**

కోసిగి పల్లెవెల్లుగు:

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) పిలుపు మేరకు కోసిగి మండలం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పరశురామ్ కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్టియు మండల అధ్యక్ష కార్యదర్శి ఈశ్వరప్ప శేఖర్ జిల్లా నాయకులు సునీల్ బాబు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. నూతన పీఆర్సీ కమిటీని నియమించి,ఉపాధ్యాయులకు వేతన సవరణ చేయాలి.ఐఆర్ (మధ్యంతర భృతి) పీఆర్సీ ప్రక్రియ పూర్తయ్యేలోపు ఉపాధ్యాయులకు తక్షణ ఉపశమనంగా ఐఆర్ ప్రకటించాలి.అలాగే సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన జూనియర్ అసిస్టెంట్ పరశురామ్ మాట్లాడుతూ..ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నాయకులు,గిరిధర్,వీరేష్,మహిళ నాయకులు సునీత,లక్ష్మి, అనిత,రమాదేవి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్, పాల్గొన్నారు.



## ప్రజల సహకారంతోనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యం

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సింధు




వెల్దండ జనవరి 30 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

ప్రజలందరి సహకారంతోనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యమవుతుందని వైద్యురాలు సింధు అన్నారు. మండలంలోని గుండాల గ్రామంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సర్పంచ్ శిరీష ఆధ్వర్యంలో 'స్పర్శ్'కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల, ఆరోగ్య కార్యకర్తలతో కలిసి కుష్టు వ్యాధి నివారణకు సహకరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి సింధు, సర్పంచ్ శిరీష మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమం చేపట్టిందని, కొట్టు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని సూచించారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోని గుర్తించి చికిత్స పొందితే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి ఉచిత మందులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాణి, పర్యవేక్షకులు మురళీకృష్ణ, మనోజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు మధుసూదన్ రెడ్డి, జహంగీర్ బి, ఆశా కార్యకర్త సుజాత, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువతలో డిజిటల్ వ్యసనం పెను సంక్షోభం

ఆర్థిక సర్వేలో కేంద్రం ఆందోళన

(పల్లె వెలుగు దినపత్రిక):




దేశంలో పిల్లలు, యువతలో డిజిటల్ వ్యసనం ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోందని కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది మానసిక సంక్షోభానికి, చదువులు మరియు పని సామర్థ్యంపై ప్రతికూల ప్రభావానికి దారితీస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26లో వెల్లడైంది. డిజిటల్ పరికరాల మితిమీరిన వినియోగం వల్ల యువతలో చదువుపై ఏకాగ్రత తగ్గడం, పనితీరు దెబ్బతినడం, నిద్రలేమి (స్లీప్ డెట్) వంటి సమస్యలు పెరుగుతున్నాయని సర్వే పేర్కొంది. ముఖ్యంగా 15 నుంచి 24 ఏళ్ల వయసు వారిలో సోషల్ మీడియా వ్యసనం అధికంగా ఉందని తెలిపింది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడటం వల్ల ఆందోళన, డిప్రెషన్, ఆత్మన్యూనత వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని సర్వే హెచ్చరించింది. ఇతరులతో తమను తాము పోల్చుకోవడం, నిరంతరం స్క్రోలింగ్ చేయడం యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని వివరించింది. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినట్లు సర్వే పేర్కొంది. మానసిక ఆరోగ్య సహాయం కోసం ప్రారంభించిన 'టెలీ-మానస్' కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 32 లక్షల కాల్స్ స్వీకరించినట్లు తెలిపింది. టెక్నాలజీ వ్యసనానికి చికిత్స అందించేందుకు బెంగళూరులోని నిమ్హాన్స్‌లో 'షట్' (శాఖు) క్లినిక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. అలాగే ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించేందుకు 2025లో ప్రత్యేక చట్టం అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. డిజిటల్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని పేర్కొన్న సర్వే, ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించింది. పాఠశాలల్లో 'డిజిటల్ వెల్‌నెస్' పై అవగాహన కల్పించే పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టాలని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ యూత్ హబ్స్ ఏర్పాటు చేయాలని సూచించింది. యువత భవిష్యత్తు బలోపేతానికి శారీరక, మానసిక ఆరోగ్యంపై సమగ్ర దృష్టి అవసరమని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది.

## రుతుక్రమ ఆరోగ్యం కూడా ప్రాథమిక హక్కే

రుతుక్రమ ఆరోగ్య హక్కు కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో భాగమని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు బయోడిగ్రేడబుల్ మెన్‌స్ట్రువల్ శానిటరీ నాప్‌కిన్లను ఉచితంగా అందించాలని అన్నిరాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల(యుటి)ను ఆదేశించింది. రాష్ట్రాలు, యుటిలు విద్యార్థులు, విద్యార్థినులకు వేర్వేరుగా టాయిలెట్ సౌకర్యాలను కల్పించాలని జస్టిస్ జె.బి.పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయా లేదా నియంత్రణలో ఉన్నాయా అన్న అంశంతో సంబంధం లేకుండా అన్ని పాఠశాలలు విభిన్న ప్రతిభావంతులకు సౌకర్యవంతమైన టాయిలెట్స్ ఉండేలా చూడాలని ఆదేశించింది."రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కింద రుతుక్రమ ఆరోగ్యం కూడా జీవించే హక్కుతో సమానం" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ సౌకర్యాలను అందించడంలో విఫలమైన ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని ఆదేశించింది. ఒకవేళ విద్యార్థినులకు టాయిలెట్స్, ఉచిత శానిటరీ నాప్‌కిన్లను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కూడా విఫలమైతే దానికి ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండాలని హెచ్చరించింది.2024 డిసెంబర్ 10న జయఠాకూర్ దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ, ప్రభుత్వ నియంత్రణలోని పాఠశాలల్లోని 6నుండి 12వ తరగతికి చెందిన కౌమార బాలికలకు కేంద్ర ప్రభుత్వ 'రుతుక్రమ పరిశుభ్రత విధానం'ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పిల్‌లో కోరారు.

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర నిరసన







-మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో.

-టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని నియోజకవర్గం తిరుమల్ నగరంలోని ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని సుప్రీంకోర్టు కోర్టులోనే వైసీపీ నాయకులు చేసిన మహా కుంభకోణం బట్టబయలైందని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ప్రెస్ మీట్‌లో తీవ్రంగా విమర్శించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ఈ మహా కుంభకోణాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ పాలు లేకుండా నెయ్యి తయారు చేయడం, నెయ్యిలో కల్తీ చేయడం, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసిన విషయం సిట్ దర్యాప్తు, చార్జిషీట్ల ద్వారా పూర్తిగా బట్టబయలైందని అన్నారు.వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, కల్తీకి రహదారి నిర్మించారని, ఎటువంటి సరైన విచారణ లేకుండా విచిత్రమైన కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు.ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల శ్రీవారి నిధులు దుర్వినియోగం అయ్యాయని తప్పు లేదని చెప్పేవారు ఎందుకు ఆంటీస్ పెటరి బెయిల్ కోసం కోర్టులకు వెళ్లారు అని ప్రశ్నించారు.కల్తీ నెయ్యి విషయమై ఎవరు మాట్లాడకూడదని కోర్టు ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారు బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు నిరాకరించారు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.వైసీపీ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు మరియు ఇతర ప్రసాదాలు తయారు చేయడం మహాపాపమని రామకృష్ణ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో, కర్నూలు పార్లమెంట్ నాయకులు, మండల & గ్రామ కమిటీ సభ్యులు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణానికి మంత్రి టీజీ భరత్ రూ.కోటి విరాళం

మొదటి పేజీ తరువాయి





మంత్రి తన వంతు సాయంగా రూ. 1 కోటి స్వంత నిధులను విరాళంగా ప్రకటించి అందరి ప్రశంసలు అందుకున్నారు. మంచి చేసే నాయకులను గుర్తుంచుకోవాలి: మంత్రి టీజీ భరత్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉర్దూ యూనివర్శిటీ, బీసీ భవన్, కాపు భవన్ వంటి ప్రజా ప్రయోజనకర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఆపేశారని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని కొనియాడారు. "దావోస్ పర్యటనలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాం. ఇప్పటికే కర్నూలు జిల్లాకు రూ. 10 వేల కోట్ల పెట్టుబడుల పనులు మొదలయ్యాయి. రానున్న రోజుల్లో రూ. 50 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తాం" అని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, 2014-19 మధ్యకాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ యూనివర్శిటీని మంజూరు చేసి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కలెక్టర్ ఫండ్స్ ద్వారా రూ. 1 కోటి మంజూరయ్యాయని, అందులో రూ. 50 లక్షలతో రోడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనాల పెంపు వంటి చర్యలతో ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ హయాంలోనే వర్సిటీ భవనాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని ఆమె స్పష్టం చేశారు. పాల్గొన్న ప్రముఖులు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ షా వలి ఖాన్, ప్రముఖ పారిశ్రామికవేత్త బి.కె. సింగ్, వర్సిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల పట్ల కూటమి ప్రభుత్వ తీరు దుర్మార్గం: మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

-నోటీసులు ఇవ్వకుండా అవమానించడం బాధాకరం.

-హిందూ మనోభావాలతో కూటమి సర్కార్ చెలగాటం: కాటసాని రామభూపాల్ రెడ్డి.

-పవన్ కళ్యాణ్.. నీ సనాతన ధర్మం ఇదేనా? వైఎస్ఆర్సీపీ నేతల ధ్వజం.




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మంపై దాడి చేస్తూ, బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తోందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. బ్రాహ్మణులను అవమానిస్తే క్షమించం! శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో దేవుడి తర్వాత స్థానం ఇచ్చి గౌరవించుకునే బ్రాహ్మణుల పట్ల కూటమి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కనీస నోటీసులు ఇవ్వకుండా బ్రాహ్మణులకు సంబంధించిన అంశాల్లో జోక్యం చేసుకోవడం, వారిని ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే సంఘటనలు కూటమి ప్రభుత్వంలో నిత్యకృత్యంగా మారాయని విమర్శించారు. పవన్ కళ్యాణ్ విజ్ఞతకే వదిలేస్తున్నాం! తిరుమల శ్రీవారి లడ్డుపై అసత్య ప్రచారాలు చేసిన కూటమి నేతలపై కాటసాని రామభూపాల్ రెడ్డి నిప్పులు చెరిగారు. "కింద నుంచి లేదా పై నుంచి మెట్లు కడిగితే మీ పాపాలు పోవు. మీ నాన్న వెలిగించిన దీపంతో సిగరెట్ కాలుస్తాడని గతంలో చెప్పిన నువ్వు (పవన్ కళ్యాణ్), ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడటం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం" అని ఎద్దేవా చేశారు. అసత్యాలతో భక్తులను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు. దేవాలయాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం! రాష్ట్రంలో హిందూ దేవాలయాలను అత్యద్భుతంగా అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిదేనని నేతలు స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే హిందూ సంప్రదాయాలపై బురదజల్లడం కూటమి నేతలకు తగదని హెచ్చరించారు. అబద్ధపు ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, వైఎస్ఆర్సీపీ నాయకులు భువనేశ్వర్ రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా బి ఆర్ సి ల నిజమైన విజయగాథ


బీజామృతంతో నారు శుద్ధి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది..

**-రైతుల వద్దకే జీవ వనరుల ఉత్పత్తులు.**
**-ప్రకృతి వ్యవసాయం రైతులకు మరింత చేరువ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లాలో కొన్ని సంవత్సరాల క్రితం ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ వనరులు రైతులకు లభించడం ఎంతో కష్టసాధ్యంగా ఉండేది. గ్రామాల మధ్య తిరుగుతూ, అరకొర నాణ్యతతో, అధిక ధరలకు ఇన్‌పుట్స్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. "మా గ్రామంలోనే నాణ్యమైన ఇన్‌పుట్స్ అందుబాటులో ఉంటే ఎంత బాగుంటుందో" అని రైతులు ఆశపడిన రోజులు ఇప్పుడు గతమయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామ స్థాయిలోనే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ( ఎన్ ఎం ఎన్ ఎఫ్) ఆధ్వర్యంలో బయో రిసోర్స్ సెంటర్లు (బి ఆర్ సిలు) ఏర్పాటవడం రైతుల జీవితాల్లో సానుకూల మార్పుకు నాంది పలికింది. వ్యవసాయ రంగంలో పెట్టుబడులను తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, వాతావరణానికి అనుకూలమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని నంద్యాల జిల్లాలో విస్తరింపజేయడంలో ఈ బి.ఆర్.సిలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. జిల్లా మరియు డివిజన్ స్థాయిల్లో శిక్షణ పొందిన బి ఆర్ సి యజమానులు నూతన విధానాలను అవలంబిస్తూ ప్రకృతి వ్యవసాయ విస్తరణకు విశేషంగా తోడ్పడుతున్నారు. రైతుల పొలాల వద్దకే నేరుగా వెళ్లి, వారికి అవసరమైన జీవ ఉత్ప్రేరకాలు, వివిధ రకాల తెగుళ్ల నివారణకు ఉపయోగించే కషాయాలను అక్కడికక్కడే తయారు


పిఎండిఎస్ ఫీల్డ్ ని పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికారులు

చేయడం లేదా బి ఆర్ సిల నుండి నేరుగా పొలాలకు చేర్చడం ద్వారా రైతులకు సులభంగా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. లింగాకర్షక బుట్టలు, పసుపు మరియు తెలుపు పల్లాలు వంటి అవసరమైన సాధనాలను కూడా పొలాల్లో ఏర్పాటు చేయడంలో ముందుంటున్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా శిక్షణ పొందిన బి ఆర్ సి యజమానులచే డోన్‌లోని శ్రీ గిడ్డాంజనేయ బి ఆర్ సి, ఆత్మకూరులోని సుభాష్ పాలేకర్ బి ఆర్ సి, కోవెలకుంట్లలోని సదానంద బి ఆర్ సి, ఆళ్లగడ్డ డివిజన్ జిలెల్ల గ్రామంలోని మణికంఠ బి ఆర్ సి, నందికొట్కూరు డివిజన్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర గో-ఆధారిత బి ఆర్ సి, నంద్యాల డివిజన్‌లోని అయ్యప్ప బి ఆర్ సిలు స్థాపించబడి, వివిధ రకాల జీవ వనరులను తయారు చేస్తూ జిల్లా వ్యాప్తంగా వందల గ్రామాల్లో వేలాది మంది రైతులకు సమగ్ర సేవలు అందిస్తున్నాయి. జిల్లాలో ప్రతి మండలంలో బి.ఆర్.సిలు స్థాపించబడిన తర్వాత నాణ్యమైన జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం వంటి ప్రకృతి వ్యవసాయ కషాయాలు రైతులకు సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ కేంద్రాలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి నూతన ఊపిరి పోస్తూ, వేలాది మంది రైతులు లబ్ధి పొందేలా చేస్తున్నాయి. ఈ మార్పును ప్రత్యక్షంగా పరిశీలించినవారిలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు ముఖ్యులు. ఇటీవల జిలెల్ల గ్రామంలో కర్రెద్దుల బాల మద్దిలేటి గారి మణికంఠ బి ఆర్ సిను కలెక్టర్ సందర్శించి, ఇన్‌పుట్స్ తయారీ విధానం, నిల్వ విధానం, గ్రామ రైతుల స్పందనను తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాలు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి ప్రకృతి


రైతు పొలంలోనే జీవ ఉత్ప్రేరకాలు తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

వ్యవసాయ ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గ్రామాల్లోనే ఇలాంటి బి ఆర్ సిలు ఉండటం వల్ల రైతుల ఖర్చులు గణనీయంగా తగ్గుతున్నాయి. రైతు పొలం పచ్చగా ఉండాలంటే నమ్మకమైన, నాణ్యమైన ఇన్‌పుట్స్ సరైన ధరకు అందుబాటులో ఉండాలి. నంద్యాల జిల్లాలోని ఈ బి ఆర్ సిలు నిజంగా 'గ్రీన్ ఇంజిన్లు'లా పనిచేస్తూ ఎన్ ఎం ఎన్ ఎఫ్ లక్ష్యాలను సమర్థవంతంగా నెరవేర్చుతున్నాయి" అని ప్రశంసించారు. ఎక్కడికెళ్లినా రైతుల స్పందన ఒక్కటే "మా గ్రామానికి బి ఆర్ సి వచ్చిన తర్వాత ప్రకృతి వ్యవసాయం మాకు మరింత దగ్గరైంది. బీఆర్సీ యజమానులు నేరుగా మా పొలాల వద్దకే వచ్చి కషాయాలు అందిస్తున్నారు" అని తెలిపారు. ప్రస్తుతం ఈ బి ఆర్ సిలు కేవలం జీవ వనరుల కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఎస్ హెచ్ జి మహిళలకు ఉపాధి కల్పించడం, ఆన్‌లైన్ విక్రయాలు, కోల్డ్ ప్రెసింగ్ యూనిట్లు, రైస్ మిల్లులు, డివిజన్ స్థాయి ప్రచార కార్యక్రమాలు వంటి విస్తృత ప్రణాళికలతో రైతు సేవలో కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. అంతేకాకుండా, ప్రకృతి వ్యవసాయంతో పండించిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా గిట్టుబాటు ధరలకు విక్రయించడం ద్వారా చిన్న రైతుకు కూడా స్థిరమైన ఆదాయం కలిగించే మార్కెట్‌ను సృష్టిస్తున్నాయి. భవిష్యత్తులో డీ మార్ట్ తరహాలో రైతులకు అవసరమైన ప్రతిదీ ఒకేచోట అందించే ప్రకృతి వ్యవసాయ సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో అనేక బి ఆర్ సి యజమానులు ముందుకు సాగుతున్నారు. ఒకప్పుడు ఇన్‌పుట్స్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన రైతులు, నేడు "మన గ్రామంలోనే నాణ్యమైన ఇన్‌పుట్స్ సరైన ధరకు అందుబాటులో ఉన్నాయి" అని సంతృప్తిగా చెబుతున్నారు.

## బండి ఆత్మకూరులో ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి30:-

లబండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలు విలువలతో పాటు అలవాట్లను అభ్యసించడం ద్వారా వ్యక్తిగత వికాసాన్ని సామాజిక పురోగతిని పెంచే ప్రక్రియ అన్నారు. మానవ మేధస్సును సానబట్టి సమాజానికి అవసరమైన బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేస్తుందని అన్నారు. విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని, అంతర్గత జ్ఞానాన్ని వెలికి తీయడం లాంటిది అన్నారు. విద్య అనేది వారసత్వం, సంస్కృతి,విలువలు మరియు భాషను ఒక తరం నుండి మరో తరానికి అందజేస్తుందని అన్నారు. వ్యక్తిగత జీవితాన్ని సన్మార్గంలో పెట్టడానికి సృజనాత్మకతను పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. పాఠశాల జీవితం ప్రతి ఒక్కరి వ్యక్తిత్వం పైన ప్రభావం చూపుతుందని పుస్తకాలతో పాటు, క్రీడలు ఇతర విభాగాల్లోనూ సమాన ఆసక్తిని పెంచుకొని ప్రతి అంశంలోనూ నైపుణ్యం సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు వక్తలు సూచించారు. విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణ సేవా భావాన్ని పెంపొందించుకోవడంలో ముందంజలో ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కళాశాల స్థల



దాతలు రాజంరెడ్డి సుజాతమ్మ ఇటీవల చిన్న సుబ్బారెడ్డి తో పాటు అతిథులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పద్మావతమ్మ ఎంపీడీవో గాయత్రి వైయస్సార్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి కృష్ణారెడ్డి జాకీర్ ఖాన్ విద్యా కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్ చిన్న సుబ్బారెడ్డి అంజాత్ ఖాన్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుర్ రాఫీ కళాశాల సిబ్బందితోపాటు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి తృప్తి క్యాంటీన్ ఏర్పాటు








**-తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలి.**
**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**
**-డ్వాక్రా మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెప్మా ద్వారా తృప్తి క్యాంటీన్ ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను హైవే రోడ్డుకు సమీపంలోని అనుకూల ప్రాంతంలో ఏర్పాటు చేశామని, ఇది 24 గంటల పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో బస్సుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో క్యాంటీన్‌కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రోజుకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం వచ్చేలా రుచికరమైన టిఫిన్లు, భోజనాలను తయారు చేసి విక్రయించాలని డ్వాక్రా మహిళలకు మంత్రి సూచించారు. మహిళల అభివృద్ధికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత వారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే అరకు కాఫీ షాప్‌ను కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, రాబోయే రోజుల్లో తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ సభ్యుల జీవన ప్రమాణాలు పెంచి వారిని లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగానే కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభించామని చెప్పారు. నంద్యాల పట్టణంలోని రూరల్ మరియు అర్బన్ ఎస్‌హెచ్‌జి గ్రూపులకు లైవ్లీహుడ్ కార్యకలాపాలను ప్రోత్సహించడంలో భాగంగా గత వారం అరకు కాఫీ షాప్‌ను ప్రారంభించామని, అది విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. తృప్తి క్యాంటీన్‌ను ఎస్‌హెచ్‌జి మహిళలు సమర్థవంతంగా నిర్వహించి మంచి లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి జిల్లాలో పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నామని, ఇందులో హార్టికల్చర్ శాఖ ద్వారా 35 శాతం సబ్సిడీతో పాటు మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మిల్లెట్స్ ప్రాసెసింగ్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎ తర్వాత ఆర్‌టిఐ చట్టం హత్యకు గురికానుందా : ఖర్గే



మహాత్మీగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తర్వాత సమాచార హక్కు చట్టం హత్యకు గురికానుందా? అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక సర్వే 2025 26 సమాచార హక్కు చట్టాన్ని పున:పరిశీలించాలని పిలుపునిచ్చింది. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన పారదర్శకత చట్టాలలో ఒకటైన దీనిని క్రమపద్ధతిలో కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని ఖర్గే ఆరోపించారు. బ్యూరోక్రాట్ల సర్వీస్ రికార్డులు, బదిలీలు, సిబ్బంది నివేదికలను బహిర్గతం చేయడం, మంత్రివర్గ వీటోతో సహా సర్వే సూచనలు, ప్రజా జవాబుదారీతనాన్ని నీరుగార్చాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఖర్గే అన్నారు. ఆర్థేక సర్వే పున:పరిశీలనకు పిలుపునిచ్చింది.

## జాతీయత భావనతోనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలం

బ్రిటీష్ వారి నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు గాంధీజి దేశంలో ఉన్న ప్రజలను ఏ విధంగా అయితే జాతీయత భావంతో ఐక్యం చేశారో అదే స్ఫూర్తితో నేడు దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ పిలుపునిచ్చారు. పలువురు ప్రముఖులు రాసిన 'లౌకిక భారతం కోసం గాంధీ' పుస్తకాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక కేంద్ర గ్రంథాలయంలో జెవివి జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంవిఎస్ శర్మతో పాటు పలువురు అతిథులు ఆవిష్కరించారు.నేడు ప్రమాదంలో పడిందని, లౌకిక భారతం కోసం గాంధీ ఏమి చేశారనేది నేడు దేశానికి చాలా అవసరమని అన్నారు. గాంధీ చనిపోయి 80 ఏళ్లు అయిందని, అయినా ఇప్పుడు ఎందుకు ఆయనపై దాడి జరుగుతుందో ప్రతి ఒక్కరూ ఉందన్నారు. రూపాయి విలువ పడిపోవడానికి నాణేలపై గాంధీ బొమ్మ ఉందని చెప్పి ఆ బొమ్మను తీసే కుట్రలు చేస్తున్నారన్నారు. గాంధీ వారసులం ఆయనను చంపింది ఎవరని ప్రశ్నించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No 37ACDFM5466G1Z1
శనివారం 31-01-2026

## దేశ సరిహద్దు వాఘా లో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ ను తిలకించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



భారత్–పాక్ సరిహద్దు వాఘా లో నిర్వహించే జెండా అవనత కార్యక్రమం రిట్రీట్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు తిలకించారు...ప్రతి రోజు ఇరు దేశాల భద్రతా దాళాలు సంయుక్తంగా అనుసరించే ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన, సైనికుల కవాతులు, విన్యాసాలను వీక్షించారు.. అనంతరం అక్కడ ఉన్న పలువురు సైనికాధికారులను కలిసిన ఎంపీ నాగరాజు, వారితో కాసేపు ముచ్చటించారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**పాణ్యం జనవరి 30 పల్లె వెలుగు :**
మండల కేంద్రంలోని ఎస్సార్బీసీ కాలనీలో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం భక్త జనుల మధ్య కనుల పండుగగా జరిగింది.స్వామివారికి ధూప దీప నైవేద్యం అనంతరం కళ్యాణ నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ చేశారు.జల వనరుల శాఖ వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో డిఈఈ నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో భక్తుల మరియు దాతల సహకారంతో స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.గుడి ప్రాంగణంలో కళ్యాణమండపం కొండ శాల భోజన శాల మొదలైనవి నిర్మిస్తే మండలంలోని ప్రజలకు కళ్యాణ మండపం అందుబాటులోకి వస్తుందని తద్వారా మండల ప్రజల కళ్యాణ మండపం కోరిక నెరవేరుతుందని కాబట్టి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరివిగా సహాయ సహకారాలు అందించాలని వెంకటేశ్వర ఆలయ కమిటీ పేర్కొంది.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు,మండల ప్రముఖులు,ఏఈఈ రఘు రాముడు ,నాయక్ , భక్తులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ సద్గురు సిద్ధరుడా స్వామి 10వ వార్షికోత్సవ వేడుకలు

**కోసిగి పల్లెవెల్లుగు:**



మండల కేంద్రమైన కోసిగిలో శ్రీ సద్గురు ఆరూఢ జ్యోతి శాంతాశ్రమం 10వ వార్షికోత్సవం జాతర కార్యక్రమం వేడుకలు సిద్ధరూఢ శాంతాశ్రమం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మొదటి రోజు అయిన శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమైయ్యాయి. మండల కేంద్రమైన కోసిగి లోని రైల్వే గేటుసమీపంలో వెలిసిన శ్రీ సిద్ధారూఢ స్వామి మఠంలో జ్ఞాన దాసోహ కార్యక్రమం, శ్రీ సద్గురు సిద్ధరూఢ స్వామి కి అభిషేకము,పంచామృతాభిషేకం,ఫలపుష్పాలంకరణ, మంగళహారుతులు,ధ్వజారోహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రవచన ప్రసంగ కార్యక్రమం జరిగింది, సర్వ సమస్యలకు మనిషి దేహమే కారణమని,స్వార్థం దూరాశాలాంటి దుర్గుణాలను వదిలి దైవ చింతన కలిగి నిస్వార్థంగా జీవించాలని, జ్ఞానం వల్ల మనిషి జీవితం సార్తకం, అవుతుందని మంచి జ్ఞానం ను ప్రతి ఒక్కరికి ప్రసాదించాలని భగవంతున్నీ,కోరుకోవాలి తప్ప, ఐశ్వర్యాలు కోరుకోరాదని ఎల్లప్పుడూ భగవంతుని నామస్మరణం చేయాలని ప్రవచనాల్లో పరామపూజ్య సద్గురు శ్రీ కరి బసవ రాజేంద్ర స్వామి ఉరవకొండ గవిమఠ సంస్థానం పీఠాధిపతులు తెలియ జేశారు. మూడు రోజుల పాటు వైభవంగా జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.అనంతరం భజన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సద్భక్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి మద్దతివ్వండి



ఖేలో ఇండియా, శాయ్ మద్దతు కోరిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి. ఢిల్లీ: కేలో ఇండియాఎస్ఏఐ మద్దతు కోసం ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ మయాంక్ శ్రీవాస్తవను మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలిసారు. క్రీడల పట్ల ఉన్నత తపనతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి దిశగా కార్యాచరణ చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవని ఢిల్లీలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు.

# శాస్త్రీయ పద్ధతులలో లేగ దూడలను పెంచాలి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 30 :**
శాస్త్రీయ పద్ధతులలో లేక దూడలను పెంచడం వల్ల రైతులు అధిక లాభాలను పొందవచ్చునని కర్నూలు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజశేఖర్ అన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ పథకంలో భాగంగా లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజశేఖర్ తో పాటు ఏడీఏ వెంకటేశ్వర్లు టిడిపి కన్వీనర్ ముమ్మడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ దూడలకు తగు మోతాదులో యాక్షన్ వేయించడం వల్ల దూడలు ఆరోగ్యకరంగా ఉంటాయని అన్నారు. నేటి దూడలే రేపటి పాడి పశువులు కాబట్టి దూడలకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులను త్రాగిస్తూ వ్యాధి నిరోధక టీకాలను సరియైన సమయంలో వేయించుకొని జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. వెలుగోడు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు లింగ నిర్ధారిత వీర్యాన్ని వినియోగించుకొని 90% పెయ్యదూడలను పొంది తద్వారా పాల ఉత్పత్తిని పెంచుకునేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం కొరకు మినీ గోకులాలు హరిత గోపాల ద్వారా పశుగ్రాసాల సాగును వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. లేక దూడల ప్రదర్శన కార్యక్రమంలో 84 దూడలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రైతులకు లివర్ టానిక్కులు, మినరల్ బ్లాకులు నాగ కృష్ణారెడ్డి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు గణాభివృద్ధి సహాయ సంచాలకులు డాక్టర్ మల్లన్న, పార్నపల్లె పశు వైద్యాధికారి జోష్నాదేవి, బండి ఆత్మకూరు వైద్యాధికారి



అనూషాలతో పాటు వైద్యాధికారులు కిషోర్ కుమార్ రెడ్డి,ప్రత్యూష జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాయి చందు, ఆహాలు సమీరా లక్ష్మి ప్రసన్న,ఉమామహేశ్వరి, జయశ్రీ,శివశంకర్ రెడ్డి, సతీష్, అర్జున్,రామకృష్ణ, గోపాలమిత్ర శేఖర్ లతోపాటు రైతు సోదరులు తెలుగుదేశం పార్టీ చెందిన వివిధ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం ప్రాహరీగోడ కూల్చివేత సనాతన ధర్మం –హిందూ సమాజానికి కలంకం–వైసీపీ

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవస్థానం శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం ప్రాహరీ గోడను కూటమి ప్రభుత్వం శ్రీశైలం ఎమ్మెల్యే సమక్షంలో ఆయన ప్రోద్బలంతో దుర్మార్గంగా ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా శ్రీశైల దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో కూల్చి వేయడం సనాతన ధర్మం, హింధూ సమాజానికి తీవ్ర కలంకం అని ఈ చర్యను వైఎస్సార్సీపీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఖండిస్తున్నామని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీశైలం నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కరివేన సత్రం ప్రాహరీ గోడ కూల్చివేతపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ... కరివేన సత్రం ప్రాహరీ గోడ కూల్చివేత హింధూ సమాజం తలదించుకోవలసిన చర్యలని, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శ్రీశైలంలో 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కరివేన బ్రాహ్మ బ్రాహ్మణ అన్నసత్రం ప్రాహరీ గోడను శ్రీశైలం ఎమ్మెల్యే ప్రోద్బలంతో అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సంబంధిత సత్రం నిర్వాహకులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం దుర్మార్గమైన చర్యలన్నారు. ఈ ప్రాహరీ గోడను శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి సాక్షిగా తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. రానున్న మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్న





సాకుతో కరివేన బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం ప్రాహరీ గోడను నిర్దాక్షిణ్యంగా కూల్చివేతను హింధూ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. సనాతన ధర్మం కాపాడాలని చెబుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్ బ్రాహ్మణలచే నిర్వహిస్తున్న అన్నదాన సత్రం ప్రాహరీ గోడ కూల్చడం హింధువుల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. భగవంతుని జోలికి వస్తే ఎవ్వరికైనా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. దేవాలయాలను, అన్నదాన సత్రాలను ప్రధాన అంశంగా తీసుకొని రాజకీయం చేయడం తగదన్నారు. తిరుపతి లడ్డు తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులను కలిపారని, కల్తీ జరిగిందని రాద్ధాంతం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నేడు ధర్యాప్తు బృందం అయిన సిట్ ఇచ్చిన నివేదికలో లడ్డుకు వాడిన నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వులను కల్తీ చేయలేదని నిగ్గుతేల్చారని దీనికి ఆయన ఏమి సమాధానం చెబుతాడో ప్రజలకు తెలియాలన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు రాజకీయం చేయడం పవన్ కళ్యాణ్ కు తగదన్నారు. శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం ప్రాహరీ గోడ కూల్చివేత తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేవాదాయశాఖ అధికారులు కరిపేన సత్రం నిర్వాహకులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం సరికాదని అన్నారు. బ్రహ్మణులు దైవానికి భక్తునికి మధ్య సారధులని వారిచేత నడుపబడుతున్న సత్రం ప్రాహరీగోడ కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం హింధూ దేవాలయాల పరిరక్షణపై నిబద్ధత లేదని అన్నారు. తిరుపతి లడ్డు తయారీలో కల్తీపై నిజానిజాలు బయటపడ్డాయని, కూటమి ప్రభుత్వం ఈ విషయంపై రాజకీయం చేశారని అన్నారు. ఆవునెయ్యిలో కల్తీ చేయడం జరగదని, ఇటువంటి వాటిపై అసత్యపు ఆరోపణలు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. హింధూ దేవాలయాల అభివృద్ధిపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, శిల్పా భువనేశ్వరరెడ్డి, నంద్యాల పార్లమెంట్ స్టేట్ సెక్రటరీ సద్దలసూర్యనారాయణరెడ్డి, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి

### –జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
కర్నూలు విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కర్నూలు ఎయిర్పోర్ట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ల మాట్లాడుతూ... ఎయిర్పోర్టు సమీపంలో నిర్ణయించిన 20 కిలోమీటర్ల పరిధి లోపు ఎత్తైన భవనాలు, విండ్ మిల్స్ , ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేయకుండా పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సూచించారు. అందుకు తగ్గట్టు ఎయిర్ పోర్ట్ నుండి బయటకు వెళ్లేందుకు, లోపలకు రావటానికి రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల లో చనిపోయిన పశువుల కళేబరాలు పడవేయకుండా, వాటి ద్వారా పక్షులు సమీపంలో చేరకుండా వారికి అవగాహన కల్పించాలని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ ను ఆదేశించారు. ఎయిర్పోర్టు పరిసరాలలో ఉన్న నాలుగు పరిశ్రమలు, మైనింగ్ లలో దుమ్ము పొగ రాకుండా ఎప్పటికప్పుడు వారికి ఆదేశాలు జారీ చేస్తూ ఉండాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డిని ఆదేశించారు. క్రాస్ ఫైర్ టెండర్స్ రాకపోకలకు గాను మూడు ఎకరాల స్థలాన్ని గుర్తించి మార్చి 31 లోపల అందజేయాలని, అలాగే డంపింగ్ యార్డ్ కొరకు అర ఎకరం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు తహసిల్దార్ విద్యాసాగర్ ను ఆదేశించారు. విమానాలు రాత్రిపూట రాకపోకలు కొనసాగించడానికి కావలసిన ఏర్పాట్లకు సంబంధించి నివేదికను రూపొందించాలని డైరెక్టర్ ను ఆదేశించారు.మెల్ స్టార్ ఏవియేషన్ సంస్థ ద్వారా పైలెట్ ట్రైనింగ్ కోర్సులను త్వరితగతిన నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను ఆదేశించారు.ఎయిర్పోర్ట్ లో



పచ్చదనం పెంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ డైరెక్టర్ ను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ భవనంలో ఉన్న సి ఎన్ ఎస్ పరికరాలను , పనిచేసే తీరును ,క్రాస్ ఫైర్ టెండర్ పనితీరును పరిశీలించారు. సమావేశం లో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ , డిఆర్ఓ వెంకట నారాయణమ్మ , కర్నూల్ ఆర్డిఓ సందీప్ కుమార్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి , డిఎం అండ్ హెచ్ వో భాస్కర్ , ఓర్వకల్లు తహసిల్దార్ విద్యాసాగర్ , ట్రాన్స్కో డిఇ సుబ్బన్న , డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు , ఇండిగో మేనేజర్ ఖాజా మొయిద్దీన్ , బిఎస్ఎన్ఎల్ ఏ జి ఎం శ్రీనివాస్ , స్టేషన్ మేనేజర్ నాగరాజు , ఐబి పుష్పరాజు , ఎయిర్పోర్ట్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు , ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు.**





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 10 మంది పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ కి తెలియచేసినారు. సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

# రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరగాలి



**-సర్వే కు డబ్బులు తీసుకో రాదు**

**-అర్జీల ను త్వరగా పరిష్కరించాలి, రైతులతో మర్యాదగా వ్యవహరించాలి**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో రెవెన్యూ శాఖ పని తీరుపై ప్రజల్లో పాజిటివ్ పర్సెప్షన్ రావాలంటే ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీ సర్వే, ఎఫ్ – లైన్, ఐవిఆర్ఎస్ కాల్స్,పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ మెదలకు రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఎఫ్లైన్‌లో ఉన్న అన్ని అర్జీలను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని , అర్జీదారులకు అనవసరంగా ఆలస్యం జరగకుండా చూడాలని , రైతుల భూములకు సంబంధించిన పనుల విషయంలో ముందస్తు నోటీస్ ఇచ్చిన తరువాతే ఫీల్డ్ లోకి వెళ్లాలని , రైతుల హక్కులు , గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బందిపై ఉందని తెలిపారు. రైతులతో ఎప్పుడూ మర్యాదపూర్వకంగా, గౌరవంతో వ్యవహరించాలన్నారు. విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు ప్రతి రోజు తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలని , గ్రామంలో హాజరు నమోదు చేసిన తర్వాతనే ఫీల్డ్ కి వెళ్లాలని ఆదేశించారు. అలాగే తమ విధుల పురోగతిపై ప్రతి రోజు సంబంధిత తహశీల్దార్‌కు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. హాజరు మరియు రిపోర్టింగ్‌లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీసర్వే ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, చిన్న పొరపాట్లు కూడా భవిష్యత్తులో పెద్ద సమస్యలకు దారితీయవచ్చని కలెక్టర్ సూచించారు. రీ సర్వే చేయడానికి వెళ్లిన వారు డబ్బులు అడుగుచున్నారుని ఐవిఆర్ఎస్ కాల్స్ రిపోర్టు వచ్చిందని , వీటిపై పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా రెవెన్యూ శాఖ సిబ్బంది సమన్వయంతో, బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... రైతు – ప్రభుత్వం మధ్య ఉన్న సమస్యను డెస్కటాప్ ద్వారా పరిష్కరించాలని , రైతుల పొలాల దగ్గర సమస్యను ప్రభుత్వ సర్కులర్లు మరియు ఆదేశాలను పాటిస్తూ స్పీకింగ్ ఆర్డర్స్ను ఇవ్వాలని వారికి విషయాన్ని వివరంగా తెలియజేసి సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని , విస్తీర్ణం లో తేడాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా వారి దగ్గర ఉన్న రికార్డులను పరిశీలించి ఎండార్స్మెంట్ ఇచ్చి వారు సంతృప్తి చెందేలాగా వివరించాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో ఆర్డిఓ అజయ్ కుమార్ , తహసిల్దార్ శేషఫణి , డిప్యూటీ తాసిల్దారులు , సర్వేయర్లు , విఆర్వోలు మొదలగు వారు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే

## డా. దాసరి సుధ సేవల మెరుగుదలపై ఆదేశాలు

పోరుమామిళ్ల జనవరి 30(పల్లె వెలుగు)





పోరుమామిళ్ల సీహెచ్‌సీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. దాసరి సుధ పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరుపై సమగ్రంగా సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరం 20242025కు సంబంధించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించలేదని గుర్తించిన ఆమె, 20252026 సంవత్సరానికి కేటాయించిన రూ.1,68,000 నిధులను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రతిరోజూ 300 నుంచి 400 వరకు ఓపీ నమోదవుతున్నప్పటికీ, ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన 12 మంది డాక్టర్ల స్థానంలో కేవలం 9 మంది మాత్రమే పనిచేస్తున్నారని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే, డాక్టర్లు మరియు సిబ్బంది రోగులను బాధ్యతగా చూసుకోవాలని, సిబ్బంది లోటు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండేళ్లుగా వినియోగంలో లేని ఎక్స్‌రే యంత్రం గత నవంబర్ నెల నుంచి పనిచేస్తున్న విషయాన్ని రోగులకు తెలియజేయాలని, అలాగే గుండెకు సంబంధించిన కీలకమైన ఇంజక్షన్ రూ.40 వేల విలువైనది ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నదన్న సమాచారాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న రోగులతో నేరుగా మాట్లాడి, అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు రికార్డులను పరిశీలించి ఆసుపత్రి నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైసీపీ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీపీ బాషా, జడ్పీటీసీ ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ రవి ప్రకాశ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, శివ, ఆసుపత్రి సూపరింటెండెంట్ శివకృష్ణతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రత పై అవగాహన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 30 :



బండి ఆత్మకూరు మండల పరిధిలోని పార్లపల్లె గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభాత్ కళాశాల విద్యార్థినిలకు ఎస్ఐ జగన్మోహన్ మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. శుక్రవారం సాయంత్రం కళాశాలకు సంబంధించి హాస్టలు విద్యార్థినులతో భద్రత విషయంపై ఎస్సై జగన్మోహన్ మహిళా పోలీసులతో కళాశాలకు చేరుకొని హాస్టల్ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి మహిళలకు వివరించారు. కళాశాల చుట్టూ కాంపౌండ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల మహిళల భద్రతకు రక్షణ కవచముల ఉపయోగపడుతుందని ఎస్ఐ వివరించారు.

# శబ్ద కాలుష్య రాయుళ్లపై పోలీసుల 'పంజా': పంప్ హౌస్ జంక్షన్ వద్ద బుల్లెట్ బైక్‌ల తనిఖీ

కర్కశ శబ్దాలు చేసే సైలెన్సర్లపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్.. భారీ జరిమానాలు

ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరిక



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



నగర రోడ్లపై చెవులు చిల్లులు పడేలా కర్కశ శబ్దాలతో దూసుకుపోయే బుల్లెట్ బైక్ రాయుళ్లకు పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. నగరంలోని ప్రధాన కూడలి అయిన పంప్ హౌస్ జంక్షన్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు (రాజూవఘెఝశ్రీ ణతీఱజవ) నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ సైలెన్సర్లను తొలగించి, అధిక శబ్దం చేసే మోడిఫైడ్ సైలెన్సర్లను వాడుతున్న వాహనదారులపై కొరడా ఝులిపించారు. జంక్షన్ వద్ద ముమ్మర తనిఖీలు గత కొంతకాలంగా బుల్లెట్ బైక్‌ల సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాల వల్ల రోడ్లపై వెళ్లే పాదచారులు, ముఖ్యంగా వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంప్ హౌస్ జంక్షన్ వద్ద పోలీసులు మాటు వేసి, అసాధారణ శబ్దాలతో వస్తున్న బుల్లెట్లను అడ్డుకున్నారు. నిబంధనలు అతిక్రమించిన పలు వాహనదారులకు స్పాట్‌లోనే జరిమానాలు విధించారు. సైలెన్సర్లు తొలగింపు.. భారీ జరిమానాలు అధిక శబ్దం చేసే సైలెన్సర్లను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు. కేవలం స్టైల్ కోసం సైలెన్సర్లను మార్చి ఇతరుల ప్రాణాలకు, ప్రశాంతతకు భంగం కలిగించడం నేరమని స్పష్టం చేశారు. సైలెన్సర్ల మార్పు చేసే మెకానిక్‌లపై కూడా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రజల హర్షం పోలీసులు చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ పట్ల స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి తనిఖీలు నిరంతరం నిర్వహించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెట్టింపు ఉత్సాహంతో 'యూనైటెడ్ జర్నలిస్ట్ ఫోరం' క్యాలెండర్ ఆవిష్కరణ

**-తహసీల్దార్ రమేష్ బాబు, ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ చేతుల మీదుగా విడుదల**

**-జర్నలిస్టుల సంక్షేమానికి ఫోరం కృషి అభినందనీయం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (ఖజీఫ్) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్-2026 ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కల్లూరు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ బాబు, అలాగే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సిఐ ఎస్. మన్సూరుద్దీన్ వేర్వేరుగా ఈ క్యాలెండర్లను ఆవిష్కరించారు. నిజాలను నిర్భయంగా చాటాలి: తహసీల్దార్. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులు సమాజంలోని వాస్తవాలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను తట్టుకుంటూనే, జర్నలిస్టుల సంక్షేమం కోసం యుజెఎఫ్ చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమన్నారు. శాంతి భద్రతల్లో జర్నలిస్టుల సహకారం: సిఐ మన్సూరుద్దీన్ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థకు, ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా నిలుస్తున్నారని తెలిపారు. నూతన సంవత్సరంలో జర్నలిస్ట్ లోకానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం. యూజెఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల సాధనతో పాటు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఫోరం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూజెఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు పి. నాగేంద్రుడు, వ్యవస్థాపకులు నీలం సత్యనారాయణ, ప్రతినిధులు మల్లికార్జున, లోకేష్, విజయ్ కుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. సూచన: ఈ వార్తను పత్రికలకు పంపేటప్పుడు తహసీల్దార్ మరియు సిఐ గారు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఫోటోలను విడివిడిగా జత చేయండి.



## మహాత్ముడి ఆదర్శాల అనుసరణే నిజమైన నివాళి



మహానంది, పల్లె వెలుగు

మహాత్మా గాంధీ మహత్తర జీవితం, ఆయన ఆదర్శాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి మహానంది మండలం బొల్లవరం గ్రామంలోని ప్రధాన కూడలి యందు ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ..ప్రధాన కూడలిలో మహాత్ముని చితా భస్మాన్ని నిక్షిప్తం చేసిన చోట అరుగును నిర్మించారని,దీనికి గాంధీ అరుగు అని నామకరణం చేయడం జరిగిందన్నారు. 25 సంవత్సరాల క్రితం కేసీ కెనాల్ కాల్వకు సంబంధించిన చిరుద్యోగి బ్యాంకారి శ్రీపతి మునయ్య కొందరు దాతల సహకారంతో చితాభస్మం అరుగుపై మహాత్ముని విగ్రహాన్ని ప్రతిష్టించారన్నారు. ఈ గ్రామం సంవత్సరాల కొద్దీ ఫ్యాక్షన్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని, అలాంటి గ్రామంలో శాంతి సామరస్యత, సమైక్యత భావాలు పరస్పర సహకారం పొందేందుకు మూల కారణం మునయ్య అవుతారని, ఆయన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ అనుచర వర్గంతో కాంగ్రెస్ లో చేరిన బీజేపీ మాజీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మందుల రామ కృష్ణ





(పల్లె వెలుగు):

ఏపీ స్టేట్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ షర్మిల సమక్షంలో ఏఐసీసీ మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్, మరియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి మదిలేటి స్వామి, ఆళ్లగడ్డ ఇంచార్జ్ బరగొడ్ల ఉషన్ భాష, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు & జిల్లా అధికార ప్రతినిధి సంజీవ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న డాక్టర్ మందుల రామ కృష్ణ నంద్యాల శిరివెళ్ల : – భారతీయ జనతా పార్టీ మాజీకిసాన్ మోర్చ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మందుల రామకృష్ణ తన భారీ అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిళ సమక్షంలో విజయవాడ కాంగ్రెస్ పార్టీ భవనంలో ఆ పార్టీ కండువా కప్పుకొన్నారు. శిరివెళ్ల పట్టణానికి చెందిన డాక్టర్ మందుల రామకృష్ణ నంద్యాల జిల్లా వ్యాప్తంగా అభిమానులను కార్యకర్తలను సంపాదించుకొని అనతి కాలంలోనే ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగారు. శిరివెళ్ల నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని నలుమూలల నుండి డాక్టర్ మందుల రామకృష్ణ అభిమానులు తరలిరావడం భారీ కానువాతో విజయవాడ వెళ్లి వైయస్ షర్మిల గారి సమక్షంలో జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం డాక్టర్ మందుల రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సుమారు 100 మంది అనుచరగణంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి భలోపేతానికి కృషి చేస్తానని ఇందిరమ్మ రాజ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తానని మందుల రామకృష్ణ పేర్కొన్నారు.

## ఉపాధి చట్టాన్ని కాపాడుకుందాం

పల్లె వెలుగు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరుమార్చి, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్- గ్రామీణ్ (విబి-జి ఆర్ఎఎం-జి)ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిద్వారా దేశంలో రైతులను, వ్యవసాయ కూలీలను బానిసలుగా చేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యాన వేతనదారులు ప్రతిజ్ఞ చేశారు. అందులో భాగంగా శృంగవరపుకోట పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉపాధి కూలీలతో తమ్మినేని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దారుణమన్నారు. చట్టం పేరు మార్చడంతోపాటు నిర్వీర్యం చేసే విధంగా మార్పులు చేసిందని విమర్శించారు. ఎన్నో ఏళ్ల నుంచి 200 రోజులు పని కల్పించాలని పోరాడుతుంటే, 125 పని దినాలకు పెంచి, గొప్పగా ప్రచారం చేసుకుంటోందని దుయ్యబట్టారు.




# శ్రీశైలం మల్లన్నకు వార్షిక ఆరుద్రోత్సవం







-పూజ కైంకార్యాలలో పాల్గొన్న ఆలయ ఈవో శ్రీనివాసరావు ట్రస్ట్ బోర్డు చైర్మన్





పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైలం మల్లన్న ఆలయంలో ధనుర్మాసంలో వచ్చిన ఆరుద్రా నక్షత్రం సందర్భంగా శ్రీస్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించారు ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవంగా నిర్వహించడం దేవస్థానానికి ఆనవాయితీగా వస్తుంది నిన్నరాత్రి శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, బిల్వార్చన,పుష్పార్చన నిర్వహించి నేడు ఉదయం శ్రీస్వామివారి ప్రాతఃకాలపూజల అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీస్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు చేసి శివాజీగోపురంలో శ్రీస్వామి అమ్మవార్లను ఉత్తరముఖంగా వేంచేబు చేయించి నందివాహనసేవ జరిపి అనంతరం క్షేత్ర ప్రధాన విధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు ప్రతీ ఉత్సవంలో మహాద్వారమైన నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే శ్రీస్వామి అమ్మవార్లు సంవత్సరంలో రెండు సార్లు శివముక్కోటి,వార్షిక ఆరుద్రోత్సవం రోజులలో మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం గ్రామోత్సవం అనంతరం భక్తులకు శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్తరం వైపున బలిపీఠం వద్ద వేంచేబు చేశారు గ్రామోత్సవం ప్రారంభమైన వెంటనే భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు ఈ ఉత్సవం ముగిసిన అనంతరం ఆరుద్రోత్సవం సందర్భంగా శ్రీస్వామి అమ్మవారి స్వర్ణరథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూరహారతులు ఇచ్చారు స్వర్ణరథం ముందు కళాకారులు కోలాటాలు ప్రత్యేక నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి....

# ప్రజల కష్టం ప్రభుత్వ బాధ్యత అత్యవసర సమయంలో అండగా నిలిచేదే మా కూటమి ప్రభుత్వం







ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు ఉమాపతి నాయుడు ఆఫీసులో 45 మంది లబ్ధిదారులకు గాను మొత్తం రూ.13,50,000/- విలువైన చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నగారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఇది కేవలం సంఖ్యల అంకె కాదు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు భరోసా ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి భారీ ఊరట. ఆర్థికంగా నిలబడలేని పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అండ ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో మొత్తం 367 మంది లబ్ధిదారులకు రూ. 1,17,79,841 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావానికి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మానవీయ దృక్పథానికి స్పష్టమైన నిదర్శనం. ఈ సందర్భంగా ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అన్నగారు నియోజకవర్గ ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ మీ వెంటనే ఉంటాను అని భరోసా ఇచ్చారు. పై కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

*-ఉద్యోగుల నుంచి 94 దరఖాస్తులు స్వీకరణ.*

*-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.*



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, అలాగే అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని, వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాస్థాయిలో పరిష్కరించవలసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత శాఖలకు నివేదిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ, వైద్య-ఆరోగ్య, విద్యా శాఖల నుంచి అత్యధికంగా సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 94 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు. ప్యాపిలి మండలం, సీతమ్మతాండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పి. వెంకటేశ్వర్లు తనకు పొజిషన్ ఐడి క్రియేట్ చేయకపోవడం వల్ల ఇప్పటివరకు వేతనం అందలేదని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్, తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఖజానా అధికారి మరియు ఐటిడిఎ పిఓలను ఆదేశించారు. నంద్యాల వైద్య కళాశాలలో జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికై పది నెలలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదని, తమ పేర్లను అప్కాస్‌లో నమోదు చేసి వేతనాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ప్యాపిలి మండలం, పోతుదొడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. చక్రేనాయక్ గతంలో అనంతపురం జిల్లాలో జరిగిన ప్రభోద ఆశ్రమ ఘర్షణ కేసులో అరెస్టై సస్పెన్షన్‌కు గురయ్యానని, ఆ కాలాన్ని అర్ధవేతన సెలవుగా పరిగణించి నిలుపుదల చేసిన ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.



# పాఠశాలల్లో, కళాశాలల్లో 'మహిళా భద్రత' రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీస్ అధికారులు






**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో పాఠశాలలలో మహిళా భద్రత' (ఔశీఝఱఅ ఝుటవ్ఎ ) సైబర్ క్రైమ్ ఈవ్ టీజింగ్ రహదారి ప్రమాదాలు మాదకద్రవ్యాల దుర్వినియోగం మొదలగు వాటిపై విస్తృతంగా అవగాహన కల్పించారు .నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.(ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పి ఒ సి ఎస్ ఒ) చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. అలాగే సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, రోడ్డు ప్రమాదాలు మరియు ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. చిన్న వయస్సులో జరిగే బాల్యవివాహాలు (జష్ట్రఱశ్రీఎ ఝీతీతీఱుస్త్రవం) వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక నష్టాలపై ఉదాహరణలతో వివరించడం జరిగింది. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంత ముఖ్యమో వారికి స్పష్టంగా వివరించారు. పోలీస్ అధికారులు సూచించిన రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాటిని ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాలకు గురై జీవితం అంధకారం చేసుకోకూడదని అవగాహన కల్పించారు. పోలీస్ విభాగం తరపున మహిళలకు ఎప్పుడు, ఎక్కడ అవసరం అయినా రక్షణ అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థులకు వివరించారు. డయల్ 100/112 (అత్యవసర సహాయం) చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ) మహిళ వేధింపులు 1091 సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930. మాదకద్రవ్యాల దుర్వినియోగారికి సంబంధించి 1972. పై నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు నాని పోలీస్ అధికారులు తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజా అభిప్రాయాన్ని మెరుగుపర్చాలి



**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవల పట్ల ప్రజల అభిప్రాయాన్ని మరింత మెరుగుపర్చేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం అనంతరం, పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల ప్రజాభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ వంటి వివిధ మాధ్యమాల ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 38 శాఖల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజాభిప్రాయం సేకరణ జరుగుతుండగా, అందిన అభిప్రాయాల ఆధారంగా సంబంధిత అధికారులకు ర్యాంకింగ్ కూడా ఇస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఓపిటిఎస్ ( ఒ పి టి ఎస్) ద్వారా అధికారుల పనితీరును నిరంతరం ట్రాకింగ్ చేయడం జరుగుతుందని, ఇందులో హాజరు శాతం, ఈ-ఆఫీస్ ఫైల్ నిర్వహణ, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఐజిఓటి కోర్సుల పూర్తి తదితర అంశాల ఆధారంగా జిల్లా అధికారుల పురోగతిని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అధికారి తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, సేవల ప్రస్తుత స్థితిని సమీక్షించి, వాటి పనితీరు శాతాన్ని పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అన్న క్యాంటీన్లు, సంక్షేమ వసతి గృహాలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా అందిస్తున్న కొన్ని సేవల్లో తక్కువ శాతం నమోదు కావడం గమనించామని, దీనిపై తక్షణమే దృష్టి సారించి మెరుగుదల చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌కు సంబంధించి రియల్ టైమ్ గవర్నర్స్ వెబ్‌సైట్‌ను జిల్లా కలెక్టర్ ఓపెన్ చేసి, జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల పనితీరు శాతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈపిటిఎస్ (ఎలక్ట్రానిక్ పనితీరు మరియు ట్రాకింగ్ సిస్టం)కు సంబంధించిన అంశాల్లో మరింత పురోగతి సాధించాలని, సంబంధిత డాక్యుమెంట్లను కూడా నిర్దేశిత గడువులోగా అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆంధ్రఅక్షర కార్యక్రమం ద్వారా మహిళలను విద్యావంతులను చేసే దిశగా మరింత వేగం పెంచాలని సూచించారు. వాట్సాప్ గవర్నర్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై విస్తృత అవగాహన కల్పించి, ప్రజలు ఆ సేవలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# ప్రకృతి వైపరీత్యాల వల్ల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**-జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక - నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందజేయాలన్నారు. జిల్లాలోఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి అవి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విపత్తుల వల్ల విద్యుత్ కు సంబంధించి హెవీ వోల్టేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి నీటి సమస్య తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు చర్యలు తీసుకుని ట్యాంకులు ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుతూ క్లీన్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాల గురించి జాయింట్ కలెక్టర్ కులం కూషంగా వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన

**పల్లె వెలుగు:**

యూరియా కోసం బూరిపేట రైతులు సర్పంచ్ బి.మధుసూదనరావు ఆధ్వర్యాన శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మండల వ్యవసాయ శాఖ అధికారి తమ గ్రామం పట్ల వివక్ష చూపుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్‌లో యూరియా కేటాయింపులో అన్యాయం చేశారని మండిపడ్డారు. మండల సర్వసభ్య సమావేశాల్లో గత రెండు పర్యాయాలు సర్పంచ్ బి.మధుసూదన్‌రావు ప్రశ్నించారని, దీన్ని ఎఒ దృష్టిలో ఉంచుకొని వివక్షత చూపుతున్నారని ధ్వజమెత్తారు. కార్యాల యం వద్ద ఎఒ లేకపోవడంతో తహశీల్దార్ కార్యాల యానికి వెళ్లి వినతి సమర్పించారు. తహశీల్దార్ హేమంత్ కుమార్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎఒను వివరణ కోరగా పది టన్నుల యూరియా పంపకానికి సిద్ధంగా ఉందని, శనివారం పంపిణీ చేస్తామని తెలిపారు.

# ఆగిన హజరత్ శ్రీ శ్రీ శ్రీ సయ్యద్ షా అల్లా బకష్ ఖాద్రి దర్గా ఉరుసు ఉత్సవములు



**+91 95500 52127: పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 30):-**

పగిలిన కిస్తీ తొట్టిని యధావిధిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామములో పురాతన కాలం నుండి హాజరత్ శ్రీ శ్రీ శ్రీ సయ్యద్ షా అల్లా బకష్ ఖాద్రి దర్గా ఉరుసు ప్రతి సంవత్సరం ఆర్ ఎస్.రంగాపురం గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు ముస్లిమ్ సోదరులు ఐకమత్యం తో ఊరుసును నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నెల 30, 31 వ తేదీలు మరియు ఫిబ్రవరి 1 వతేది, ఈమూడు రోజులు దర్గాను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి,గ్రామ ప్రజలు బంధు, మిత్రులతో, చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు కలిసి, కుల మతాలకు అతీతంగా, సామారస్యంతో ఉరుసు కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో,సాంస్కృతిక కార్యక్రమాలతో,ఆటపాటలతో,క్రీడలతో, ఒంగోల్ గిత్తల బండ లాగుడు పందెంలతో సంతోష సంబరాలతో నిర్వహించే ఉరుసును, అనివార్య కారణాల వల్ల నిలుపుదల చేయడమైనది. ఈ గురువారం నుండి ఉరుసు ఉత్సవాలు మొదలయ్యేవి. కిస్తీ పగల గొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని, దర్గా ముందు గ్రామ ప్రజలు రోడ్డుపై కూర్చొని, శుక్రవారం నిరసన చేపట్టారు.గతంలో కూడా నిరసన రూపంలో ప్రభుత్వానికి తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని,యధావిధిగా ఉరుసు కార్యక్రమాలు జరిగేటట్లు తగు చర్యలు చేపట్టవలయునని గ్రామ పెద్దలు, ప్రజలు కోరుతున్నారు.

# జంబులా పరమేశ్వరి అమ్మవారి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఎద్దుల బండ లాగు పోటీలు



**రుద్రవరం.పల్లె వెలుగు:**

రుద్రవరం గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ జంబులా పరమేశ్వరి అమ్మవారి 13వ వార్షికోత్సవ మహోత్సవం ఫిబ్రవరి 1, 2026 ఆదివారం రోజున జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించబడే వృషభరాజముల బండలాగుడు పందెములు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి, ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా ₹25,000 నుండి ఆరో బహుమతి ₹4,000 వరకు నగదు పురస్కారాలను దాతల సహకారంతో అందజేయనున్నారు. ఆధ్యాత్మికతతో పాటు వినోదాన్ని పంచేందుకు పట్టాభిరామ కోలాట బృందం చే కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తెలిపారు.

# ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**పల్లె వెలుగు:**



కలికిరి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకో వాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని మహల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రికి సంబంధించిన ఒపి రిజిస్టర్, డిస్పెన్సరీ రిజిస్టర్ తదితర రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. చిన్న పిల్లలకు టీకాలు ఎప్పుడు ఎప్పుడు వేస్తున్నారు ఎలా వేస్తున్నారు వంటివి అడిగారు. చిన్న పిల్లలకు వేసే టీకాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారా లేదా టీకాలు వేసే తేదీలపై ప్రజలకు ముందుగానే తెలియజేస్తున్నారా లేదా వంటి ప్రశ్నలను ఆసుపత్రి సిబ్బందిని అడిగారు. సిబ్బంది కొరత ఏమైనా ఉంటే వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపి పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్ను పరిశీలించి ప్రజలకు అన్ని రకాల వసతులు ఉండాలని, ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఆపరేషన్ జరిగేలా చూడాలన్నారు.

# 30%మధ్యంతర భృతి(ఐ ఆర్) ప్రకటించాలి. ఎస్ టి యు



**రుద్రవరం.పల్లె వెలుగు :**
ఎస్ టి యు దశల వారి ఉద్యమం లో భాగంగా పిఆర్సి ని ఏర్పాటు చేసి తక్షణం 30% ఐ ఆర్ ప్రకటించి మేనిఫెస్టో లో పేర్కొన్న మెరుగైన పిఆర్సి మరియు సిపిఎస్ రద్దు తదితర పెండింగ్ బకాయిల విడుదల ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల కు ఇచ్చిన హామీల ను ప్రభుత్వం అమలు చేయాలి అని ఎస్ టి యు ఏపీ రుద్రవరం మండల శాఖ ఆధ్వర్యంలో ,రుద్రవరం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఆదిశేషయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎస్ కన్వీనర్ సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్టియుఆధ్వర్యంలో ఫిబ్రవరి -10 న జిల్లా కేంద్రాలలో తలపెట్టిన ధర్నాకు అలాగే ఫిబ్రవరి25 న ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్ హబీబుల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు గురునాథ్, నరసింహారాజు, జిల్లా కౌన్సిలర్స్ ఉసేనయ్య, అబ్దుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి -సిపిఎం

## వి.బి.జి.రామ్. జి పేరును రద్దు చేయాలి.

**పల్లె వెలుగు బేతంచెర్ల (జనవరి 30 ):-**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను వ్యవసాయ కూలీలు ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లయ్య, సాదిక్ హుస్సేన్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్ లు కోరారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సాదిక్ హుస్సేన్, ఎల్లయ్య గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేందుకు, సవరణలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ పట్టనాయకులు ఖాజా అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ద హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించారు. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనుల పేరుతో 60 రోజుల ఉపాధిని సస్పెండ్ చేసి ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తుంది.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్లు అదనపు భారం పడనుంది. ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో వున్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలదు? మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతు గా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలి. మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో దీన్ని వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ కోరుతున్నది. మోడీ తెచ్చిన 2025 చట్టంలో టెక్నాలజీని వినియోగించవచ్చని చెప్పారు, బయోమెట్రిక్ పెట్టి రెండు పూటల పని చేయాలని పని ప్రదేశాలలోనే ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని పథకంలో చెప్పారన్నారు. కనీస వేతనం లేకుండా రెండు పూటలా పనిచేయడం అంటే కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా వెట్టి చాకిరిని ప్రోత్సహించడమేనని వారన్నారు. జాబ్ కార్డులను ఆధార్ తో అనుసంధానం చేసి దేశంలో ఒక కోటి జాబు కార్డులు రద్దు చేశారన్నారు. కూలీలు, రైతులతోపాటు కార్మికులు, విద్యార్థులు, యువకులు,మహిళలు యావన్మంది మోడీ తెచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా జరుగు ఉద్యమంలో భాగస్వాములు కావాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు రామాంజనేయులు, మద్దిలేటి స్వామి,రాజు, శ్రీనివాసులు, స్వామి నాయుడు, హరికృష్ణ, మధు, లోకేష్, రమణారెడ్డి, జలంధర్, మద్దిలేటి, నారాయణ, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు డైరీ-2026 ఆవిష్కరణ విధుల్లో సిబ్బందికి మార్గదర్శి!

**-ఆవిష్కరించిన ఏపీఎస్పీ 2వ పటాలం కమాండెంట్ దీపిక పాటిల్ ఐపీఎస్**
**-పోలీసు సంక్షేమానికి అధికారుల సంఘం కృషి అభినందనీయం**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన లి'పోలీసు డైరీ 2026'లిను కర్నూలు ఏపీఎస్పీ రెండవ పటాలం కమాండెంట్ దీపిక పాటిల్ ఐపీఎస్ శుక్రవారం ఆవిష్కరించారు. రెండవ పటాలం ఏపీఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలో పోలీసు ఉన్నతాధికారులు మరియు అధికారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.సమాచార నిధిగా డైరీ: కమాండెంట్ దీపిక పాటిల్ ఈ సందర్భంగా కమాండెంట్ దీపిక పాటిల్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే పోలీసు అధికారులకు, సిబ్బందికి నిత్యం అవసరమయ్యే కీలక సమాచారాన్ని ఈ డైరీలో పొందుపరచడం గొప్ప విషయమని కొనియాడారు. సాంకేతికత పెరిగినప్పటికీ, అత్యవసర సమయాల్లో ఫోన్ నంబర్లు మరియు ఇతర సమాచారం కోసం ఈ డైరీ ఒక చక్కని మార్గదర్శిగా ఉపయోగపడుతుందని ఆమె ప్రశంసించారు. సిబ్బంది సంక్షేమమే మా లక్ష్యం: ఆర్. మల్లికార్జునుడు జిల్లా పోలీసు అధికారుల సంఘం స్టేట్ కో-ఆప్షన్ మెంబర్ ఆర్. మల్లికార్జునుడు మాట్లాడుతూ.. పోలీసుల విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారికి పని సులభతరం చేసేందుకు ప్రతి ఏటా ఈ డైరీని తీసుకువస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన శాఖల నంబర్లు, అత్యవసర సమాచారం ఇందులో నిక్షిప్తమై ఉంటుందని పేర్కొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. పాల్గొన్న అధికారులు: ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేంద్రబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు ఎం. భాష, వెంకటరమణ, ఆర్ఐలు నగేష్, రామాంజనేయులు, శిక్షావల్లి, కరుణాకర్, ఆర్ఎస్ఐ ఓబులేసు, అధికారుల సంఘం అధ్యక్షులు పెద్దన్న, కోశాధికారి హరిశ్చంద్రుడు, కార్యనిర్వాహక సభ్యులు సాదిక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా శ్రీ చక్ర పూజ

**శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన కూడలి శృంగేరి పీఠాధిపతులు**
**భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసిన స్వామీజీ**
**సూర్య దత్త గోశాలను సందర్శించిన యతీంద్రులు**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కూడలి శృంగేరి మహాసంస్థాన దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం పీఠాధిపతులు, దత్త రాజ్ ఘూనాపాటి శ్రీమద్ జగద్గురు శంకరాచార్య వారి ఆధ్వర్యంలో శ్రీ చక్ర పూజ అత్యంత వైభవంగా జరిగింది. జయ గురుదత్త నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శాస్త్రోక్తంగా క్రతువు పీఠాధిపతులు తెల్లవారుజామునే ఆలయానికి చేరుకోగా, నిర్వాహకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ వారు శ్రీ చక్రానికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి లోక కల్యాణం కోసం ప్రార్థించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. భక్తులకు ఆశీర్వచనం పూజా కార్యక్రమం అనంతరం ఆలయ ట్రస్టు సభ్యులు, మాతృమండలి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు స్వామీజీ వారు ఆశీర్వచనాలు అందజేశారు. స్వయంగా తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేసి, భగవంతుని కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గో సేవలో స్వామీజీ అనంతరం స్వామీజీ వారు ఆలయ ప్రాంగణంలోని సూర్య దత్త గోశాలను సందర్శించారు. గోమాతలకు పూజలు నిర్వహించి, పశుగ్రాసాన్ని అందజేశారు. హిందూ ధర్మంలో గోసంరక్షణకు ఉన్న ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, మాతృమండలి సభ్యులు, వేద పండితులు మరియు నగరంలోని భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# ప్రజల మానసిక ఉల్లాసానికి ఉద్యానవనాల అభివృద్ధి



**-వీనస్ కాలనీ పార్కు అభివృద్ధికి మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**
**-నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలి**
**ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నగర ప్రజల మానసిక ఉల్లాసం, ఆహ్లాదకర వాతావరణం కోసం ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవార నగరంలోని వీనస్ కాలనీ పార్కులో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణం, థెరప్యూటిక్ గార్డెన్ (పంచతత్వ నడక మార్గం), నడకబాట, గ్రీనరి ఏర్పాటు, 168 అడుగుల జాతీయ జెండా నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో ప్రజలకు ప్రశాంతత, ఆరోగ్యకర జీవనశైలి అందించడంలో ఉద్యానవనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు నిత్యం వినియోగించుకునేలా అన్ని మౌలిక సదుపాయాలతో పార్కులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా నగరంలో పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. నగరంలో రూ.25.25 కోట్ల సాధారణ, రూ.4.16 కోట్ల 15వ ఆర్థిక సంఘం, రూ.40 లక్షలు 'కూడా' నిధులతో అభివృద్ధి పనులను చురుగ్గా జరుగుతున్నాయని, అలాగే త్వరలో కర్నూలు నియోజకవర్గ పరిధిలో కొత్తగా 6 పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపియస్) పథకాల ద్వారా అక్రమ లేఅవుట్లు, అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ పథకాల ద్వారా ప్రజలు తమ ఆస్తులకు చట్టబద్ధత సాధించడంతో పాటు నగరాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూరుతాయని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, టిపిఈలు పవన్, రాజేష్, బి.ఉదయ్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఆర్థిక సహాయం



**వెల్దండ జనవరి 30 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసపత్రి సరస్వతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. శుక్రవారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, అధైర్య పడకూడదు అండగా ఉంటామని చెప్పారు.తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లింగం, చలి చీమల నిరంజన్, బండోనిపల్లి మాజీ సర్పంచ్ అంజయ్య,వార్డు సభ్యులు జంగిలి సునీత ఆనంద్, సిర్సనగండ్ల శేఖర్, రంగనాథం, సీనియర్ నాయకులు గోపి,రవికుమార్, వెంకటయ్య, అనిల్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో రోడ్ల పాట్లు- అధికారులది నిర్లక్ష్యమా కాలనీవాసుల కర్మమా

**కమిటీలు వేశారు.. ఊరించారు.. రెండు నెలలైనా అతీగతీ లేదు!**

**బురద కూపంలా మారిన దారులు.. నిత్యం ప్రమాదాల గుప్పిట్లో ప్రజలు.**

**కమిషనర్ సార్.. మమ్మల్ని నరకానికి వదిలేస్తారా? అంటూ కాలనీవాసుల నిరసన.**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
అధికారుల ఉదాసీనతకు, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనానికి పందిపాడులోని ఇందిరమ్మ కాలనీ సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. అభివృద్ధి మాట దేవుడెరుగు.. కనీసం నడవడానికి రోడ్లు లేక ఇక్కడి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్ల నిర్మాణం కోసం రెండు నెలల క్రితమే కమిటీ వేసి, ప్రక్రియ ముగిసిందని ఆర్భాటంగా ప్రకటించిన అధికారులు.. ఆ తర్వాత ఆ ఊసే మర్చిపోయారు. పనులు మొదలయ్యేది ఎప్పుడు? మా కష్టాలు తీరేది ఎప్పుడు? అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.
కాగితాలకే పరిమితమైన హామీలు! రెండు నెలల క్రితం హడావిడి చేసిన అధికారులు, రోడ్ల నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలిగిపోయాయని నమ్మబలికారు. కానీ, నేటికీ అక్కడ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. మట్టి రోడ్లపై నడవలేక, గుంతల మయమైన దారుల్లో నిత్యం ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోవాలా? అని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నల వర్షం.. అధికారుల మౌనం! కాలనీ వాసులు అధికారుల తీరుపై నిప్పులు చెరుగుతున్నారు. వారి ఆవేదనలో కొన్ని తీవ్రమైన ప్రశ్నలు: కాంట్రాక్టర్ల కొరతా? లేక కమీషన్ల లొడతా?: పనులు ప్రారంభం కాకపోవడానికి కారణం కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడమా? లేక అధికారుల అంతర్గత వ్యవహారాలా? కమిటీల పేరుతో కాలయాపన ఎందుకు?: ప్రక్రియ అంతా పూర్తయ్యాక కూడా పని మొదలుపెట్టకుండా ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సమంజసం? ప్రజా ఆవేదన పట్టదా?: వర్షం వస్తే చిత్తడి, ఎండ కాస్తే దుమ్ము.. ఈ నరకం నుంచి మాకు విముక్తి ఎప్పుడు కల్పిస్తారు? ఆందోళన బాటలో కాలనీవాసులు! "కమిషనర్ సార్..మీ ఏసీ గదుల్లో నుంచి బయటకు వచ్చి మా వీధుల దుస్థితి చూడండి" అంటూ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం కాగితాల మీద సంతకాలతో సరిపెట్టకుండా, క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే స్పందించి రోడ్ల పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ఆందోళన చేపడతామని ఇందిరమ్మ కాలనీ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో

## -ఉచిత వైద్య శిబిరం









మహానంది. జనవరి 30 (పల్లె వెలుగు):
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సత్రం లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 400 మందికి పైగా ఉచిత వైద్యం, 3500 రూపాయలు విలువగల పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, స్త్రీ ప్రసూతి మరియు సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ అరుణకుమారి, గైనకాలజీ లాప్రోస్కోపీ వైద్యులు డాక్టర్ డి ఫాతిమా బి, కాస్మటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ కె పద్మ ప్రియాంక, ఎముకలు మరియు కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ తదితరులు వైద్యం ఉచితంగా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లె గ్రామ పెద్దలు ప్రజలు నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**

**నిర్లక్ష్యం వహించకండి.**

**ప్రజల్లో మార్పు రావాలి.**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
రోజురోజుకూ బంగారం ధరలు గణనీయంగా పెరగడంతో దొంగతనాలకు అవకాశం ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గృహాల్లో బంగారం, విలువైన ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాలని లేదంటే బ్యాంకు లాకర్లలో ఉంచుకోవాలని తెలిపారు. ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల భద్రతా చర్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఇళ్లలో బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను నిల్వ ఉంచకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని , ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను ముందుగానే అరికట్టవచ్చన్నారు. అపరిచిత వ్యక్తులు బంగారం కు మెరుగులు దిద్దుతాం అంటూ ఇళ్లలోకి వచ్చే ప్రయత్నం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వివాహాలు, శుభకార్యాల సమయంలో బంగారం ఆభరణాలు ధరించినప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుంపులుగా ఉండే ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ వంటివి జరిగే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణ, గ్రామ శివారులలో ఉన్న ఇళ్ళను, ఒంటరి వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుంటూ టార్గెట్గా రెక్కీ చేస్తూ, చైన్ స్నాచింగ్లు, ఇళ్లల్లో చోరీలు చేసి, నంబర్ ప్లేట్లులేని బైకులతో వచ్చి బంగారు ఆభరణాలను ఎత్తు కెళు_న్నారన్నారు. ఉత్సవాలు, జాతరలకు ఎట్టి పరిస్థితుల్లో నూ బంగారు నగలు వేసుకొని వెళ్లకండా ఉండడం ఉత్తమమన్నారు. అపార్ట్ మెంట్లు , ఇళ్ళ వద్ద భద్రత కు జఋఎ, అలారాలు ఉంచుకోవడం ఉత్తమమన్నారు. ఒంటరిగా నడిచేటప్పుడు లేదా ప్రయాణాల్లో జాగ్రత్త వహించాలన్నారు. అత్యంత విలువైన ఆభరణాలను ఇంట్లో కాకుండా బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలన్నారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, దొంగతనాల ప్రయత్నాలు గమనించినా వెంటనే డయల్ 100 / డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని, అప్రమత్తతే భద్రతకు మూలమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గాంధీ విలువలు దేశానికి అత్యవసరం

పల్లె వెలుగు
కడప అర్బన్ లౌకిక భారతం నిర్మాణం కోసం గాంధీ విలువలు దేశానికి అత్యవసమని సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిళ్లా కుమారస్వామి పేర్కొన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి బుక్ హౌస్ ప్రచురించిన లౌకిక భారతం కోసం గాంధీ పుస్తకాన్ని సిపిఎం కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపా ధ్యక్షులు పిళ్లా కుమారస్వామి మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొడుతూ చరిత్రను వక్రీకరిస్తున్న సందర్భంలో గాంధీ విలువలు చారిత్రక సత్యాలను చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు





కోసిగి, జనవరి- 30 (పల్లెవెలుగు):
సమర్థవంతంగా ప్రజల వరకు తీసుకెళ్లుటకు కోసిగి మండలానికి చెందిన జీఎంస్కీఎస్ తో పాటు కోసిగి పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, పోలీసు సేవలపై విశ్వాసం కల్పించడం, ప్రజా భద్రత పరిరక్షణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఐవిఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత (హెల్మెట్, సీట్‌బెల్ట్, ట్రాఫిక్ నిబంధనలు), అలాగే మహిళలు మరియు బాలికల భద్రత వంటి ముఖ్యమైన అంశాలపై గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సవివరంగా చర్చించారు. సూచనల మేరకు పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామస్థులను వ్యక్తిగతంగా కలుసుకుంటూ, అలాగే సమావేశాలు, గ్రామ సభలు నిర్వహిస్తూ, ప్రజల్లో వివిధ అంశాలపై సమర్థవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలతో నేరుగా సంప్రదింపులు కొనసాగిస్తూ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించడమైనది. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలనీ, ఏ సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలపాలి అని అన్నారు.

# నంద్యాల మండలం కానాల గ్రామంలో వెలగని వీధిలైట్లు

**-ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని గ్రామ సర్పంచ్..సెక్రటరీ**



నంద్యాల బ్యూరో. జనవరి 30 (పల్లె వెలుగు):
నంద్యాల మండలం కానాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత 20 రోజుల నుండి వీధి లైట్ వెలగడం లేదని గ్రామ సర్పంచి కి అలాగే గ్రామ సెక్రెటరీ కి ఎన్నిసార్లు విన్నవించుకున్న వాళ్లు పట్టించుకోవడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇ. చెన్నయ్య అన్నారు.దాదాపుగా 20 రోజులు అవుతా ఉంది తమరి చెప్పబట్టి తమరు ఎందుకు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తే మాకు ఎలక్ట్రీషన్ పలకడం లేదు మేము ఏమి చేయాలి మీ ఇష్టం వచ్చినేది చేసుకోండని గ్రామ సెక్రెటరీ అంటున్నారు కాబట్టి పై అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో వీధిలైట్స్ వేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాము అలాగే ఎస్సీ కాలనీకి చెత్త సేకరించేవారు దాదాపుగా వారం రోజులు అవుతుంది రావడం లేదు అలాగే ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక సిమెంట్ రోడ్లపై నీళ్లు చేరి మురికి కుంటలను తలపిస్తున్నాయి.నిల్వ ఉన్న నీటిపై దోమలు చేరి అవి ప్రజలను కుట్టడంతో టైఫాయిడ్ మలేరియా చికెన్ గున్యా వంటి తదితర ప్రాణాంతక మైన రోగాలు వచ్చి ప్రజలు అంటు రోగాల బారిన పడుతున్నారు.గ్రామంలో దోమలు అధికంగా ఉన్నాయి కావున బ్లీచింగ్ పౌడర్ ఫాకింగ్ చేసి ప్రజలను అంటురోగాల భారీ నుండి కాపాడాలని కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-తహసిల్దార్ యాదగిరి రెడ్డి, విద్యాధికారి జమదాగ్ని**



కీసర. పల్లె వెలుగు దినపత్రిక. 30:
క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కీసర తహసిల్దార్ యాదగిరిరెడ్డి, మండల విద్యాధికారి జమదాగ్ని అన్నారు. శుక్రవారం తెలంగాణ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల కీసరగుట్టలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్యారమ్స్, చెస్, కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఆటల్లో గెలుపోటలములు పట్టుంచుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఈటీ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రుక్మాంగద మరణం మూగబోయిన సాహితీ లోకం

-మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి



వెల్దండ జనవరి 30 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

ప్రముఖ కవి రుక్మాంగద మరణంతో సాహితీ లోకం మూగబోయిందని, ఆయన సాహిత్యం ప్రజా చైతన్యానికి అద్దం పట్టిందని, ఆయన పద్యం ప్రతి సామాన్యుని నోట మాటగా నిలిచిపోయిందని వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన ఆయన సంస్మరణ సభకు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి మాట్లాడుతూ.. కవి రుక్మాంగద రెడ్డి 50 సంవత్సరాలుగా నిర్విరామంగా మూడు వేలకు పైగా పద్యాలు రచించారని, కథలు నవలలు కూడా రాశారని, రేడియో ప్రవక్తగా పని చేశారని, శివతత్వంలో శివుని నందిని ఎద్దుగా భావించి, తన దగ్గర ఒక ఎద్దు ఉంది, నీ దగ్గర ఉన్న ఎద్దును (నందిని) నాకు ఇస్తావా వ్యవసాయం చేసి నీకు బువ్వ పెడతానని రాసిన పద్యం అప్పట్లో చాలా ప్రజాదరణ ఉందాయని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య, మాజీ ఎంపిటీసీ లింగం, కూన స్కైలాబ్, భాజపా సీనియర్ నాయకులు గుద్దేటి రామస్వామి,నాగులు నాయక్, మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న నీటి ట్యాంకును తొలగించాలి

వెల్దండ జనవరి 30 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):



మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో ఇండ్ల మధ్యన, నిరుపయోగంగా, ప్రమాదకరంగా ఉన్న నీటి ట్యాంకును తొలగించాలని కాలనీవాసులు అన్నారు. ఈ నీటి ట్యాంక్ నిర్మాణం 2006 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సహకారంతో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ సర్పంచ్ లాలు నాయక్, మాజీ ఎంపీటిసి తెలగ మల్ల లక్ష్మమ్మల ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది. అప్పటినుండి చాలా రోజుల వరకు నీటిని ఎక్కించకపోవడంతో నిరుపయోగంగా మారిపోయింది.ఇండ్లకు సమీపంలో , శిథిలావస్థకు చేరి, నిరుపయోగంగా ఉన్న ట్యాంక్ ఎప్పుడు తమ ఇండ్లపై కూలి పడుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సందర్శించి నీటి ట్యాంకును పరిశీలించి తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పకాడి కృష్ణయ్య, పోలే చక్రవర్తి, కొమ్ము పర్వతాలు, పోలే పార్వతమ్మ, పకాడి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వెల్దండ జనవరి 30 ప్రతినిధి రామాంజనేయులు(పల్లె వెలుగు దినపత్రిక):



మండల కేంద్రానికి చెందిన దాసపత్రి సరస్వతి గత కొంతకాలంగా నా ఆరోగ్యంతో బాధపడుతూ.. శుక్రవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతురాలి భర్త లక్ష్మీ నారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సుమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు రంగనాథం, మారేపల్లి శ్రీను, ముదిగొండ రమేష్, పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హమీద్, మట్ట నిరంజన్ గౌడ్, పిట్ల సుధాకర్, బడక రామకృష్ణ, తుంగ శ్రీను, మట్ట రవి గౌడ్, మట్ట శేఖర్ గౌడ్, మట్ట మహేష్ గౌడ్, ఈదులపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి







-నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

అహింస అనే ఆయుధంతో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటి చెప్పిన జాతిపిత మహాత్మా గాంధీజీని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. అహింస, శాంతి నినాదాలతో బ్రిటిష్ పాలకులను దేశం నుంచి తరిమికొట్టిన ఘనత మహాత్మాగాంధీకి దక్కుతుందని తెలిపారు. సత్యం, నైతిక విలువలు, దేశభక్తి వంటి సిద్ధాంతాలు నేటి యువత జీవితానికి దిశానిర్దేశం చేయగలవని పేర్కొంటూ, గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి చేసిన పాపాలు వారే అనుభవించాలి

సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయటం సిగ్గుచేటు

టిడిపి మండల కన్వీనర్ ఖాసింవలి

నందవరం పల్లె వెలుగు జనవరి 30



నందవరం మండలంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ ఖాసీంవలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మీ వైసిపి ప్రభుత్వం లో మీరు చేసిన పాపాలు మీ చిన్నాన్నను ఇంట్లో మీరు చంపుకుంటే ఆరోజు మీ గత వైసిపి ప్రభుత్వంలో ఉన్న సాక్షాలు మీకు అంత తెలుసు కాబట్టి ఈరోజు ఎంతో పవిత్రంగా కొలిచే వెంకటేశ్వర స్వామి లడ్డును మీరు రసాయన కెమికల్స్ తో తయారు చేయించి వచ్చిన భక్తులకు లడ్డూలను అమ్ముకొని సొమ్మును చేసుకోవడం మీకు అలవాటేనని తెలియజేశారు పవిత్రంగా కొలిచే దేవుని ప్రసాదంలో ఎక్కువ రసాయనాలు కలిపి వచ్చినటువంటి భక్తులకు రసాయనాలు కలిపిన కెమికల్స్ లడ్డును వచ్చినటువంటి భక్తులకు అమ్ముతుంటే దేవుడు చూసి ఒకనే ఉంటాడా అందుకోసమే మీకు గత ప్రభుత్వంలో 150 సీట్లు గెలుపు పొందిన మీరు మొన్న జరిగిన ఎలక్షన్లో మాత్రం 11 సీట్లకు పరిమితిమయ్యారని తెలియజేశారు వైసీపీ గద్దెనెక్కిన టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు, కల్తీకి రహదారి నిర్మించారు. తిరుమలను అక్రమాల పుట్టగా మార్చుకున్నారు. 'విచిత్ర కంపెనీలతో ఎటువంటి లోతు విచారణ. జరపకుండా టెండర్లు కట్టబెట్టారు అర్హత లేకపోయినా భారీ ఎత్తున టెండర్ కట్టబెట్టారు ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల స్వామివారి నిధుల దుర్వినియోగం చేసారు వైసీపీ ప్రభుత్వం టెండర్లలో పాల్గొనే డెయిరీ పాలు సేకరించాల్సిన పనిలేదని, వెన్న సేకరణ,నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేదని, డెయిరీ మూడేళ్ల కార్యకలాపాలు చేయక్కర్లేదని, ఏడాది చాలని, రూ.250 కోట్ల టర్నోవర్ అవసరం లేదని, రూ.150 కోట్లు ఉంటే చాలని నిబంధనలు మార్చేసింది ఐదేళ్లు హిందూమతంపై, హిందూ దేవుళ్లపై,పూజారులపై దాడులు చేసారు చిన్న కేసు కదా.అని పరకామణిలో దొంగతనం చేసిన వాళ్లను వెనుకేసుకొస్తారు బంగారం తాపడం అని ఏకంగా స్వామి వారికి బురిడీ తొడుగు తొడిగారు పట్టు లేకుండా నకిలీ పట్టు వస్త్రాలు ఇచ్చి కోట్లు దోచుకున్నారు టీటీడీలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు టీటీడీ వెబ్ సైట్లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్ సైట్ లింక్ పంపడం దర్శనం వసతి అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచడం వంటి అనేక ఘటనలు గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉన్నా జగన్మోహన్ రెడ్డి మాత్రమే పట్టు వస్త్రాలు ఇచ్చి హిందూ సంప్రదాయాలను జగన్ రెడ్డి కాలరాశాడు.రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం, అంతర్వేది రథం దగ్ధం, సింహాచలం అపవిత్రత, దుర్గ గుడిలో వెండి సింహాల చోరీ వంటి వాటిని జగన్ రెడ్డి ప్రోత్సహించాడు కాబట్టే వైసీపీ పాలనలో, భారతదేశ చరిత్రలో ఎక్కడా ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్లో దేవాలయాలు, హిందూ మతంపై దాడులు జరిగాయి తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందవరం గ్రామ అధ్యక్షులు భీమన్న వడ్డీ గోపాల్. మాచాపురం బడేసబ్ నదికీరవాడి బజారి సత్తిరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన

-ఆదోని డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.






ఆదోని(పల్లె వెలుగు):

మండల మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆదోని డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల వరకు తీసుకెళ్లుటకు ఇస్పీ పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి హేమలత మాట్లాడుతూ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, పోలీసు సేవలపై విశ్వాసం కల్పించడం, ప్రజా భద్రత పరిరక్షణ, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, ఐవిఆర్ఎస్ కాల్స్కు సంబంధించిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత (హెల్మెట్, సీట్బెల్ట్, ట్రాఫిక్ నిబంధనలు), అలాగే మహిళలు మరియు బాలికల భద్రత వంటి ముఖ్యమైన అంశాలపై గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సవివరంగా చర్చించారు. సూచనల మేరకు పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామస్థులను వ్యక్తిగతంగా కలుసుకుంటూ, అలాగే సమావేశాలు, గ్రామ సభలు నిర్వహిస్తూ, ప్రజల్లో వివిధ అంశాలపై సమర్థవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలతో నేరుగా సంప్రదింపులు కొనసాగిస్తూ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించడమైనది. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలనీ, ఏ సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్కు తెలపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ ఐ మహేష్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్ముదామా..ఆగుదామా..



వాంకిడి,

పత్తి ధర పెరుగుతుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పంట చేతికి వచ్చిన ప్రారంభంలో ప్రైవేట్లోనూ ధర ఉంది. తక్కు వ పండించిన రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లలేక వ్యాపారులకే విక్రయించేందుకు మొగ్గ చూపారు.పత్తి ధర పెరుగుతుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పంట చేతికి వచ్చిన ప్రారంభంలో ప్రైవేట్లోనూ ధర ఉంది. తక్కు వ పండించిన రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లలేక వ్యాపారులకే విక్రయించేందుకు మొగ్గ చూపారు. కొందరు మాత్రం ధర లేదని నిల్వ చేశారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువగా ప్రైవేట్లో పలుకుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com